చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సరం చందా	రు 6-0-0 —	అర్ధసంవత్సరం చందా	రు 3-8-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 26-0-0	సంవత్సరానికి	రు 20-0-0
అర్ధసంవత్సరం	13-8-0	ఆరుమాసాలకు	10-4-0
3 మాసాలకు	6-12-0	3 మాసాలకు	5-4-0

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 1-2-1945. No, 250

316167

అంతిమవిజయంలో నాజీనియంత విశ్వాసం!

జర్మన్ ప్రజలకు హెర్ హిట్లర్ విజ్ఞప్తి

ప్రాణాలర్పింప సిద్ధంకావాలని హెచ్చరిక

లండను, జనవరి 30: "భగవంతుడు మన ప్రజలను సృష్టించినాడు. మనప్రజను రక్షించుటద్వారా మనం భగవత్ సృష్టిని కాపాడుతూ వున్నాము. ఈ మహా సంగ్రామంలో ఒకే సూత్రాన్ని అచరించాలి, ఒకే ఆజ్ఞను పాలించాలి. ఈ యుద్ధంలో ఎవడైతే తోడి గౌరవప్రతిష్ఠలను సంపాదించుకొంటాడో అతడు తన ప్రాణాన్ని తనవారి ప్రాణాన్నీ రక్షించుకుంటాడు. ఎవడు అతినీచంగా భీరువులవలె వెనుకనుంచి మనలను పొడుస్తాడో వాడు విధిగా అతి నీచపు చావు చస్తాడు.

"ఈ సమయంలో జర్మన్ ప్రజలకూ నా అనుచరులకూ ఒకే విజ్ఞప్తి చేస్తూ వున్నాను. పూర్వంకంటే అధిక ప్రతిఘటనాశక్తిని కనబరచాలి. ప్రతి జర్మన్ పౌరుడూ చివరవరకూ తన ధర్మాన్ని నెరవేరుస్తాడని నేను ఆశిస్తున్నాను.

"ఈ యుద్ధంలో మనోదృఢ విజయం ఆసియా ప్రాంతాలకుగా యూరప్‌కూ, ఆఖండానికి శతాబ్దాన్నర నాయకత్వం వహించివున్న జర్మనీకే సమకూరుతుంది."

హిట్లర్ తన సైనిక కార్యాలయం నుంచి తన అధికార ప్రాప్తినిన 12 వ వార్షికోత్సవ సందర్భంలో పావుగంట పైవిధంగా ప్రసంగించినాడు.

అమోఘయుక్తులుకారు

జర్మనీ భవిష్యత్తుగురించి మిత్రనాయకులు చెప్పే కబుర్లు మనమ్మేటంతే అమోఘయుక్తులు జర్మన్‌లు కాదని చెపుతూ ప్రస్తుతం, ఇక ముందు కూడా తమ శత్రువులు జర్మన్ నగరాలమీదా, జర్మను ప్రజలమీదా ప్రయోగించే అస్త్రాల ఫలితంగా కలిగే ఫలితాలు కన్సర్వేటివ్-గమ్యూనిస్టు విజయంవల్ల జర్మనీకి కలిగే కష్టనష్టాలముందు బహు తక్కువ అని జర్మన్ ప్రజలకు తెలిపినాడు.

ఎక్కడ ఏ పరిస్థితుల్లో అయినా సరే అంతిమవిజయంవరకూ ఈపోరాటాన్ని సాగించాల్సిందే అనే సంకల్పం, పట్టుదలను గట్టి చేసుకోవాలని హెచ్చరించినాడు ఎంతటి కష్టాన్నైనా ఓర్చి తమ పనిని తాము నిర్వహిస్తామనికూడా స్పష్టంచేసినాడు. ఎంతటి త్యాగాన్నయినా సరే చేయడానికి జర్మన్ ప్రజలంతా సిద్ధపడాలన్నాడు. ప్రస్తుతం ఎంత విషమంగా వున్నా ఆఖరుకు అంతా చక్కబడగలదని ధైర్యం చెప్పినాడు.

అంతా మనకు అనుకూలమే

"మనధైర్యసాహసాలవల్ల, శక్తిసామర్థ్యాలవల్ల, మనత్యాగం పట్టుదలవల్ల అంతా మనకనుకూలంగానే అవుతోంది. ఈనాడు తూర్పున బందులు వేసి ప్రజలు

2 వ పేజీ చూడుడు

నా యకత్రయ సమావేశం

హాస్కిన్సుగారి ప్రకటన

శత్రువిముక్తరాజ్యసమస్యలే చర్చనీయాంశములు

రోము, జనవరి 30: అమెరికా ప్రెసిడెంటు రూజువెల్టుగారి రాయబారియగు హారీ హాస్కిన్సుగారు రోమునగరంలో పత్రికాప్రతినిధులతో యిలా చెప్పారు:

రూజువెల్టు, చర్చిలు, స్టాలిను అనే మిత్రరాజ్యాల నాయకులకు ముగ్గురికీన్నీ యుద్ధసంకల్పముల విషయంలో అభిప్రాయభేదం లేదు. కాని ఇంకా సుఖ్ఖమైన కొన్ని యితర విషయాలు పరిష్కరించుకొని సమన్వయించుకోవలసినవి ఉన్నాయి. ఇటీవల యూరోపుఖండంలో శత్రువులచే ఆక్రమింపబడిన రాజ్యాలను పెక్కింటిని శత్రువుల చేతులలోనుండి మిత్రసేనలు విడిపించగల్గినవి. ఈశత్రువిముక్తరాజ్యాలకు సంబంధించిన సమస్యలే కొన్ని పెద్ద చిక్కులుగా వున్నాయి. యుద్ధతంత్రం విషయంకంటె యీ శత్రువిముక్తరాజ్యాల విషయంలోనే ముఖ్యంగా ముగ్గురు నాయకులు కలిసి సంప్రతించుకోవలసి యున్నది.

నాయకత్రయ సమావేశం త్వరలోనే జరుగ గలదని లోకం అంతా అనుకుంటూ వున్నది ఈ వసంతరితు ఖండించుటకు వీలు లేదు. వున్నటుగానే హాప్కిన్సుగారు మాటలాడితే, నాయకత్రయ సమావేశం జరిగితే, అట్టిది జరిగినప్పుడు పై జెప్పిన వ్యవహారసమస్యలు చర్చింపబడునని మాత్రమే హాప్కిన్సుగారు అన్నారు. కాబట్టి యీ నాయకత్రయ సమావేశం ఎప్పుడు జరుగుతుందో వారు నిశ్చయంగా ఏమీ చెప్పలేదు. రష్యను సేన బ్రహ్మాండమైన దండయాత్ర సాగిస్తూ ఉండటంవల్ల మార్షలు స్టాలినుకు ఇంకా కొంతకాలంవరకు ఈ పిరిసలుపకుండా చేతినిండా పనిఉండగలదు.

పోపుతో హాప్కిన్సుగారి సంభాషణ

హాప్కిన్సుగారు మంగళవారంఉదయం కాతలికుల క్రియస్తవ జగద్గురువైన పోపుగారిని సందర్శించి మాట్లాడితే. ఇటలీ విదేశాంగమంత్రియగు సీనియరు డిగాస్పెరీగారితో సోమవారంనాడు మాట్లాడితే.

హాప్కిన్సుగారు నేడు మంగళవారము రోమునుండి బయలుదేరి వెళ్లితే.

యీజిప్టుకు తూర్పుప్రాంతంలో జరుగవచ్చు

కైరో, జనవరి 30: నాయకత్రయ సమావేశం త్వరలో జరుగనున్నదనే వదంతులు మాటంగా కైరోనగరంలో మరికొన్ని వదంతులు వ్యాపిస్తున్నాయి. కైరోనగరమందున్న హిల్టాన్ హోటలులోగాని ఆస్వాన్ హోటలులోగాని నాయకత్రయ సమావేశం జరుగుననియు, అందుకొరకై ఆ రెంటిలో ఏదో ఒక హోటలును ప్రభుత్వమువారు తమ వినియోగంకొరకై కావలసినదిగా కోరినియు వదంతులు వ్యాపించియున్నవి కాగా, దక్షిణాఫ్రికాయగా యీ వదంతులన్నియు అసత్యమని తెలిసింది. నాయకత్రయ సమావేశం యీజిప్టుకు తూర్పుగా ఉన్న బహు ప్రాంతంలో సమావేశం కావచ్చుననియా, అటువంటి ప్రాంతంలో సమావేశము జరుగుట వల్ల యీ క్లిష్ట యుద్ధపరిస్థితిలో స్టాలిను అచటినుండి యుద్ధతంత్రమును సుఖంగా నడిపించుటకు వీలగునియు యీ వుల్లోని ప్రజలు అనుకొనుచున్నారు.:

హారీహాప్కిన్సుగారు లండనునుండి ప్యారిసు వచ్చి పోయినట్లు వార్తలు వచ్చినవి. అచటినుండి సోమవారంనాడు రోము నగరానికి వచ్చారు.

రూజువెల్టు ఎక్కడికివెళ్లెనో తెలియదు

లండను, జనవరి 30: ప్రసిడెంటు రూజువెల్టుగారి 63 వ జన్మదినోత్సవం అమెరికాలో అంటటం జరుగనుగాని, యీ ఉత్సవకార్యక్రమంలో రూజువెల్టు పాల్గొనుట లేదు. అమెరికనురేడియోలో నేడు మంగళవారంరాత్రి ప్రకటింపబడెను. ప్రసిడెంటు రూజువెల్టుగారు వాషింగటనులో లేరు. ఎక్కడికి వెళ్లియున్నారో ఇప్పుడు తెలియలేదు.

"ఉత్తర విశాఖ"లో రేషనింగ్ లోపం

పంటలో అంచనా లోపము

శ్రీకాకుళం: జనవరి 30 ఉత్తరవిశాఖపట్నము కిసాన్ కాంగ్రెసు ఖాసు నివారక సంఘాధ్యక్షులు కిమెళ్ల కుమారస్వామిగారు ఉత్తరవిశాఖ జిల్లాలో సంచారముచేసి ఆహారపదార్థ సేకరణను గురించిన్నీ రేషనింగును గురించిన్నీ ఈ విధముగా ప్రకటించినారు:

"మనిషి ఒకటికి 80 తులాలవడ్లను కానీ 40 తులాల బియ్యంకాని రేషనింగు ఏర్పాటు చేసినారు. ఈ ఏర్పాటును ప్రజలందరూ నిరసిస్తున్నారు. ఇది ఏమాత్రమున్నూ చాలడములేదు. ఈ రేషన్ ఒక్కపూటకయినా సరిపోవడము లేదు. ఈ ప్రాంతంలో నూటికి 86 మంది వ్యవసాయ కమతము చేసేవారు. వీరికి జొన్నలు, సజ్జలు, రాగులతోపాటు రోజుకు 80 తులాల బియ్యముకాని 200 తులాల వడ్లుకాని కావలసియుంటుంది.

పండిన దాని కన్నా రెండు రెట్లో మూడు రెట్లో పండినట్లు రెవెన్యూ అధికారులు అంచనా వేసినారు. యుద్ధానికి అసలు ఇరవై పుట్లు పండితే 32 పుట్లుగా ప్రభుత్వమువారు అంచనా వేసినారు. ఈ ఇరవై పుట్లు అయినా కాలవల క్రింద సాగు అయిన భూములలోనే పండింది. అసలు ఉన్న భూములో నూటికి దెబ్బయి రెండు వంతులు మెట్ట భూములే. ఈ మెట్టసాగు అయిన వరి అంతా వర్షాధారముమీదనే పండింది. ఈ మెట్టసాగు యకరానికి 12 పుట్లే అయింది. బీదరయితులు దుస్థితిని అంతా విచారించడానికి విచారణ సంఘము ప్రభుత్వమువారు ఏర్పాటుచేయవలెనని కోరడము అయింది.

ప. రంగంలో యుద్ధప్రజ్వలన

అమెరికన్ ప్రథమసేన ఎదురుదాడులు

బర్లిన్, జనవరి 30: "గర్ట్రూ డెన్బర్గునద్ద మాస్‌నదీ ముఖస్థానానికి మీద మిత్రబలాలు రాత్రి బలప్రయోగం సాగిస్తున్నదాడుల మూలాన పశ్చిమరంగంలో భీకరయుద్ధం సాగుతోంది. సెయింటువిత్ ఉత్తరాన జర్మనుశ్రేణులలో మిత్రబలాలు చొచ్చుకొనిరాగలిగినవి. అట్లాగే యిరువైపులా తీవ్రపోరాటం జరుగుతూ ఉంది." అని చేటిజర్మను సైనికకార్యాలయ ప్రకటన.

అన్నిరంగాలలో యుద్ధప్రజ్వలన

హాలెండులో మాస్‌నది రంగంనందు దిగువలో ఉత్తర లక్సెంబర్గువరకు యుద్ధం మళ్లీ తీవ్రంగా ప్రజ్వల్లుతున్నదనీ కెనడాసైనికులు మాస్‌నదివద్ద జర్మనురక్షణాలపై పలుమార్లుదాడులు సాగిస్తున్నారనీ నిన్నటి రోజు రోర్‌నదీ స్థానరంధ్ర సెయింట్ విత్ ప్రాంతాలలోఖాడా గొప్పయుద్ధాలు ప్రజ్వల్లాడనీ జర్మన్ రేడియో యుద్ధవార్తలు చెప్పాడు

ఆర్డెనెస్‌నుంచి సీజ్‌ఫ్రీడ్ శ్రేణికి వాపసునెళ్లిన మిగిలియుండే శత్రుసేనలపై అమెరికాసేనలు దాడులు సాగిస్తూ ముందజపేస్తున్నాయి. చాలా జర్మన్ దళాలు యిదివరకే సీజ్‌ఫ్రీడ్ శ్రేణి చేరుకొన్నవి. కొద్ది వెనకభాగం దళాలుమాత్రం మిత్రబలాల పురోగమనం నిరోధించటానికి పోరాడుతున్నాయి.

అమెరికా 1 వ డివిజను సైనికులు 3000 గజాలు ముందుకు వెళ్లాయి. ఉదయం మాస్‌నదిపు అడవిలో ఒక ప్రధాన రహదారి కూడలిలోగల ముర్రింగెన్ అను స్థలాన్ని పట్టుకున్నారు. అదే డివిజను వారు సెయింటువిత్ ప్రదేశంలో హాన్సుఫిల్టు అను స్థలము యింకా కొన్ని చిన్నస్థలాలు స్వాధీనపరచుకున్నారు.

జర్మనీలో అమెరికా తృతీయసేనకు స్థావరం

సెయింట్ విత్‌కు 8 మైళ్లు దక్షిణంలో వెల్ఫెన్‌హాసెన్ సమీపమున అవర్‌నదిదాటి తూర్పుగట్టుమీద జర్మనీదేశంలో 42 మైళ్లు పొడవు 9 మైళ్ల వెడల్పుగల స్థావరం అమెరికా తృతీయసేన ఆక్రమణలోవుంది. జర్మనీదేశమున అవర్‌నది తూర్పుగట్టున గల వెల్ఫెన్‌హాసెన్ అనే స్థలమును అక్కడి ఒక మైలు ఉత్తరంగా గల స్టూహ్ అనుచోటును మిత్రబలాలు పట్టుకొనియున్నాయి. పంచుడి జమ్మి మైలు పురోగమించి అవర్‌నదికి ఒక మైలు

2 వ పేజీ చూడుడు

నిర్బంధంలో ఉన్న భారత నాయకుల విడుదల

వెంటనే జరగాలని వాషింగ్‌టన్‌సభ తీర్మానం

బ్రిటన్‌లో అధికారప్రచారాన్ని ఎదుర్కొడానికి బ్రాక్వేఏర్పాటు

వాషింగ్టన్, జనవరి 30: భారత స్వరాజ్య జాతీయసమితివారు ఏర్పరచిన భారత స్వరాజ్యోత్సవమునాడు నిన్నరాత్రి వాషింగ్టన్ ప్రెస్ క్లబ్ వెయ్యిమందితో నిండిపోయింది.

ఉపన్యాసకులు మాట్లాడుతూఉండగా సభికులు చెవులు దోరబెట్టుకొని ఉత్సాహంగా విన్నారు.

విచారణలేకుండా భారతదేశంలో వేలకొద్దీఉన్న బందీలను వెంటనే విడిచివేయటం మంచిదని అమెరికాప్రభుత్వం బ్రిటిషు ప్రభుత్వానికి చెప్పవలసిందిగా ఈ సభవారు వాంఛిస్తూ అట్లాంటిక్ ప్రణాళిక ప్రకారం భారతస్వరాజ్యాధికారి పూనుకోవలసినదని విన్నవిస్తున్నారు. దూరప్రాచ్యంలో తొందరగా గెలవగలందులకూ, చిరంతనశాంతిని సాధించగలందులకు ఈచర్య యెంతైనా అవసరమని భావిస్తున్నాము అని సభవారు తీర్మానించారు.

భారతి వివాదం ఏమో ఆలోచించి ప్రభుత్వనిధానం తెలుపవలసిందనే ధోరణిలో ఉపన్యసించారు.

భారత ప్రజల ఆవేదన ఆలకించినట్లయితే వారి రోషమును రగిలించుటమే అవుతుందని సెనేట్ ప్రతినిధి కాఫీ అన్నాడు.

బ్రిటిషువారు భారతదేశ మనుచించి కూచోటంకన్న యుద్ధకృషికి పేరేభంగపాటులేదని సెల్లర్ చెప్పాడు.

బ్రిటన్ చేసేపనులల్ల భారత ప్రజలకి రోషమెక్కువై తిరగబడబోతున్నారని డాక్టర్ అనూప్‌సింగ్ అన్నాడు.

అరునులో అమెరికా రష్యా ప్రభుత్వాలు భారతదేశ విముక్తికి గొప్పసాయం చేయగలవని బ్రూ ఫీల్డ్ అన్నాడు.

భారతదేశం పెద్ద బందిఖానా, స్వరాజ్యమత మొక్కటే గాని వేరేమతం దేవులాటలు లేవని విజయలక్ష్మి ఉద్ఘోషించింది.

కాంగ్రెస్ దూషణ: బ్రిటిష్ ప్రముఖుల నిరసన

లండన్, జనవరి 29: హోరాబిన్‌గారి అస్వతంత్ర భారతస్వరాజ్య సరంభ సమితి వార్షికసభ ఇక్కడ జరిగింది - జర్మనులకేమో బుద్ధి చెప్పాలంటున్నారు ఇక్కడ స్వదేశంలోనే మనం భారతదేశవిషయమై నేర్చుకోవలసిందేంతైనా ఉందని హోరాబిన్‌గారు చెప్పారు భారత ప్రశ్న కొందరు ప్రచారం చేసినట్లు జటిలంకాదు మూత్మ మేమ. అక్కడ భారతదేశంలో స్వరాజ్యమంటే ఎంతటి ఆర్థతో మనము పడుతున్నారో మనం గ్రహించగలిగినట్లయితే భారతవివాదము తేల్చివేయటం, తేలికే. మసక మసకగా తెలుసుకున్నందుకే అదేదో విడదీయరాని చిక్కుగా కనిపిస్తున్నదని హోరాబిన్‌గారు తెలిపారు.

ఈ మధ్యనే భారతదేశం వెళ్ళి వచ్చిన మాగరెట్ బోస్ అక్కడ చూచిందీ విన్నదీ తెలుసుకున్నదీ చెయిసూ గంటసేపు మాట్లాడింది. యుద్ధసమయంలో భారతీయులు ఏం బాధలు పడినారో మీకేం తెలుసు. అలాటి బాధలు మీరు పడలేదు దామె. భారతదేశ పత్రికలు కన్నంత స్వేచ్ఛ ప్రపంచంలోమరెక్కడా లేదని ఇండియా ఆఫీసుకక్కతిప్పకోవడం చెబుతున్నది అక్కడంతా తారుమారుగా ఉంది.

1942 లగాయతు భారతదేశంలో మార్షల్ లా గడ్డుగా ఉంది స్వజాతిమోజాని కైవెనకులాడుతున్నా అంతర్జాతీయ ధ్యాస భారతాని కన్నంత మరెక్కడా గోచరం కాదని స్వానుభవంవల్ల చెబుతున్నానని మాగరెట్ బోస్ ఉద్ఘాటించింది. కాంగ్రెసు, దేశప్రజలు జపాన్ అనుకూలురనటం పచ్చి అబద్ధమేనని.

భారతప్రభుత్వ నిర్బంధ విధానం హర్షించలేక ఈమె ప్రభుత్వోద్యోగం వదిలేసినప్పుడు ఈమె ప్రభుత్వ శత్రువంటూ ఉత్తరాలు వచ్చినవని తెలిపింది కాంగ్రెసు-లీగు భేదాలు స్వదేశమయాలు. అవి లెక్కకు రాకూడదు. రాజ్యాధికారం భారతదేశం పరమవాలన్నదే అసలు సంగతి. జనగణ పరిమత్తు ఎన్నుకొన్న రాజ్యాంగ సంస్థకే అధికారం లభించాలని స్వంతానికికాదని కాంగ్రెసు ఏకరువు పెట్టనే పెట్టిందని మాగరెట్ బోస్ వివరించి చెప్పింది.

భారత విషయాలనుగురించి బ్రిటిషు ప్రజలకి చెప్పవుట్టేట్లు ఏమిచేయదలచిందీ, సమితి కార్యదర్శి ఫెన్నర్ బ్రాక్వే వివరించాడు. ఎన్నికలు జరిగే సమయానికి వలపన్నినట్లుగా దేశమంతటా కార్యకారులను నియమించి భారత స్వరాజ్య విషయము అర్థార్థులందరూ విశిగా ఆలోచించేలాగున ఏర్పాట్లు చేస్తానన్నాడు. ఎన్నికలలో గెలిస్తే భారత స్వాతంత్ర్యానికి పూర్తిగా ఆమోదంతామనే ప్రతిజ్ఞా పత్రికను సోషలిస్టులు మొదలైన అభ్యర్థులు సంతకం చేయవలసిందిగా అడుగుతారు.

హిందూస్తానీ సోషల్ క్లబ్‌లో స్వాతంత్ర్యోత్సవం చేశారు. బారిస్టర్ మెహిద్దీన్ అధ్యక్షుడుగా వున్నాడు వందేమాతరంపాట పాడినారు. జిందాబాదు నిస్వనాలతో సభ ముగిసింది.

కాంగ్రెస్ నాయకుల ప్రకటనలపై నిషేధం?

బీహారుప్రభుత్వం కొత్తఉత్తరువులు

పాట్నా, జనవరి 29: దినపత్రికలలో వచ్చినవారి ప్రకటనలకు ఉపన్యాసములకు సంబంధించిన ఎట్టి విషయమును ముందుగా రాష్ట్రీయప్రెస్ సలహాదారుని అనుమతి కైకొనకుండ పాట్నాయందలి యే వార్తాపత్రికయు ప్రకటింపరాదని ఒక బీహారు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. ఇట్టి విషయములన్నియు మొదట పరిశీలనార్థము పంపబడవలెను: మాజీ ప్రధానియగు శ్రీ కృష్ణసిన్హా, సర్చిలైట్ పత్రికా సంపాదకుడగు శ్రీ మురళీమనోహర్ ప్రసాద్, బీహారు ఎసెంబ్లీ డెప్యుటీ స్పీకరు ప్రొ॥ అబ్దుల్ బారీ, శ్రీ అనుగ్రహ నారాయణ్ సిన్హా, పండిత ప్రజాపతిమిశ్రా గారలు.

సేవాగ్రామములో ఆశ్చర్యము

వార్ధాగంజి, జనవరి 30: 5 గురు కాంగ్రెసు నాయకులపై బీహారు ప్రభుత్వమువారు ఇంటరక్షెమెంటు ఉత్తరువులు జారీ చేసినందులకు సేవాగ్రామవాసులవారు ఆశ్చర్యచకితులైరి. ఈ విషయము మహాత్ముడికి తెలుపబడెను. కాని యీ కేసు విచారణము తెలియవలసి యుండుపై వ్యాఖ్యానము గావింప అయన అయిష్టముగా వున్నాడు. ఇంకా విషయమై ప్రస్తుతము తానేమియు చెప్పదలచుటలేదని యునైటెడ్ ప్రెసువారికి శ్రీ అనుగ్రహనారాయణసిన్హాగారు చెప్పిరి. (యు. ప్రె.)

మహాత్మునితో అనుగ్రహ నారాయణ్‌గారి చర్చ

సేవాగ్రామ్, జనవరి 30: కొంతమంది కాంగ్రెస్ నాయకుల ఉపన్యాసముల సందర్భమున బీహారు ప్రభుత్వమువారు గావించిన నిషేధము నిషేధములనుగూర్చి మాజీ బీహారు మంత్రి శ్రీ అనుగ్రహనారాయణ సిన్హాగారు గాంధిమహాత్ముతో చర్చించిరి. 'నాయకుల ఉపన్యాసము కు ప్రభుత్వమువారు అపార్థము కల్పించిరి. బీహారు స్థితిగతులను సరిగా గ్రహింపక పోయిరి. నాయకుల కార్యకలాపమును పరిశీలింపకుండ వారిట్టి నిషేధాజ్ఞను జారీ చేసియుండకూడదు' అని సిన్హాగారు చెప్పినట్లు తెలియవచ్చినది. బీహారు ప్రభుత్వమువారికి స్థితిగతులను స్పష్టముచేయు అవకాశమునకై సిన్హాగారు మాచమన్నారని చెప్పుచున్నారు. (ఆ. ప్రె)

నిర్మాణ కార్యక్రమము కొనసాగించువారి అర్హతలు

వార్ధా, జనవరి 30: క్రమము తప్పకుండ నూలు పడుపుట, గ్రామములలో చేరుబడిన వస్తువులనే ఉపయోగించుట, అహింసలో సంపూర్ణ విశ్వాసము అను మూడు ప్రమాణములను బట్టి నిర్మాణ కార్యక్రమము కొనసాగించు ప్రచారకులు పరీక్షింపబడుదురని మాజీ బీహారు మంత్రి శ్రీ అనుగ్రహ నారాయణసిన్హాగారితో సంభాషించిన ప్పుడు మహాత్ముడు చెప్పెను. (ఆ. ప్రె)

అహింసాప్రతి బందిపోటులను, ప్రభుత్వపు అత్యాచారములను, నిర్బంధ చర్యలను, విధ్వంసమును గర్హించవలసినదే, అహింసా విధానము సవరించినట్లు కొందరు ఆరోపించినదు నిరాకరిస్తూ అలాటి సవరణ ఏమీ కావించలేదని మహాత్ముడు చెప్పాడు.

బందిపోటు స్వరాజ్యం అక్కర్లేదు. నిజంగా అహింసా వ్రతి అయిన వాడు ప్రాణమొడ్డి అయినా సరే బందిపోటు పనులను గర్హించాలని మహాత్ముడు అనుగ్రహ నారాయణసింహాగారితో చెప్పారు.

సిన్హా-డా॥ సయ్యద్ సంభాషణలు

వార్ధాగంజి, జనవరి 30: శ్రీ అనుగ్రహ నారాయణ సిన్హాగారు డా॥ సయ్యద్ మహమ్మదుగారితో దీర్ఘకాలము సంభాషించిరి. బీహారునందలి ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అయన డా. మహమ్మదుగారికి కరపరచెను. సిన్హాగారు రేపు పాట్నాకు బయలుదేరి వెళ్లుచున్నారు. యు. ప్రె.

ఫ్రాంక్‌ఫర్ట్‌పై రష్యన్ సేనల విజృంభణ

బర్లిన్‌నుంచి బవేరియాకు జర్మన్‌ప్రభుత్వ కార్యాలయాల మార్పు

లండన్, జనవరి 30: ఫ్రాంక్‌ఫర్టుకూ హ్యూస్టిర్స్‌కూ మధ్య ప్రాంతంలో బ్రహ్మాండమైన సోవియట్ టాంకుదళం మహాపూర్వుగా ముందుకు వస్తోందని బర్లిన్ అధికార ప్రకటన వెల్లడించింది. ఈ రెండు స్థానాలూ బర్లిన్‌కు తూర్పుగా 40 మైళ్ల కంటే యెక్కువదూరంలో లేవు.

మార్షల్ జుకోవ్ సేన ఓడర్ నదిని, ఫ్రాంక్‌ఫర్టు సమీపంలో చేరుకుంటున్నట్లు బర్లిన్ వైనికవ్యాఖ్యాతా జర్మన్-వైనిక రేడియోకూడా తెలియచేస్తున్నాడు. జర్మన్ ఖండాంతరవార్తాసంస్థ వ్యాఖ్యాత జుకోవ్‌కు సేనలు పోజ్నల్‌కు తూర్పుగా జర్మన్ సరిహద్దుకు దాటి బర్లిన్‌కు 81 మైలు దూరంలో వున్న శ్రేణిని సమీపిస్తున్నవన్నాడు. జులీబాల్ - స్కీవిబస్ రైలుమార్గాన్ని ముప్పయిమైళ్ల రంగలో సోవియట్ టాంకుదళాలు ముట్టడిస్తున్నట్లు కూడా ఈయన తెలియచేసినాడు. ఫ్రాంకుఫర్టుదాపున ఓడర్‌నదికి 42 మైళ్లలో సోవియటు సేన ఉన్నట్లు ఇంకొకవల్ల తెలుస్తూవుంది.

డ్రేసిన్-న్యూబెంటు పిక్‌లమధ్య చాలా విస్తీర్ణమైన రంగంలో క్యూస్ట్రిన్ దిశగా రష్యన్ లు విజృంభిస్తున్నట్లు జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది. ఈ విజృంభణ జుకోవ్ నాయకత్వాన జరుగుతూ వుంది.

రష్యన్ విజృంభణ ఫలితంగా లక్షలకొద్దీ జర్మనులు పశ్చిమంగా వస్తున్నారట. ఈ ప్రవాహం దాదాపు పాతికముప్పయిమైళ్ళపొడవు వుందని జర్మన్ వార్తాసంస్థ ప్రకటన.

స్టాక్‌హోమ్, జనవరి 30: జర్మనుప్రభుత్వ శాఖలు బర్లిన్‌నుంచి బవేరియాలోని బీరయత్‌కు మార్చబడుచున్నవని స్వతంత్ర జర్మను సంస్థ ప్రకటన తెలుపుతూ వుంది. హిట్లర్ మాత్రం జోబర్ సోల్జ్‌బర్గు పర్వత దుర్గంలోనే వుంటాడట. రిబెన్‌ట్రాప్ బాడ్ ఫూషెల్‌లోనూ హిమ్లర్ బాడిన్ వీలర్‌లోనూ వున్నారట.

కోనిగ్స్‌బర్గు అంతా మంటలమయంగా వుంది. ప్రజలు అక్కడ్నుంచీ పిలావ్‌కూ కోనిగ్స్‌బర్గురేవుకూ సామ్‌లాండ్ దీవికీ ఖాళీచేసి వెళుతున్నారు. లక్షలకొద్దీ స్త్రీలు, పిల్లలు, పురుషులూ కూడా అవసర సామగ్రితో కోనిగ్స్‌బర్గును ఖాళీ చేస్తున్నారు. (2-వ పేజీలో)

మార్షల్ టిటో ప్రధాన మంత్రి?

సుబసిక్ బృందం బెల్గ్రేడు ప్రయాణం

లండను, జనవరి 29: మార్షల్ టిటోను కలుసుకోవాలని యుగోస్లావియా ప్రధాన మంత్రి డాక్టరు ఐవన్ సుబసిక్కు తోడిమంత్రులతో కలిసి ఈ వారం అఖరుకు బెల్గ్రేడ్ పోయినాడు.

వేగిరమే టిటోను కలుసుకొని అతడు ప్రధానిగా ఉమ్మడిప్రభుత్వం పెట్టటం అవసరమని బ్రిటిషుప్రభుత్వం భావిస్తున్నది. అంటే సుబసిక్ చర్యకు ఒప్పుకొనేది లేనిది పీటరు రాజా ఈ వారంలో తేల్చుకోవాలి.

పీటరుకు అమెరికాప్రభుత్వం పంపిన ఉత్తరాన్ని గురించి ఇక్కడ వ్యాఖ్యానించటం లేదు. కాని విదేశాగ వ్యవహార నిర్వాహంలో సహకార మవసరమని చర్చిల్ రూజ్‌వెల్ట్‌తో చెప్పటం అవసరమనిపిస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలుస్తున్నది. అమెరికా లోడ్డాటు బ్రిటిష్ ప్రభుత్వంవారికి రుచిస్తున్నది కాని గ్రీసులోను పోలండులోను లాగానే యుగోస్లావియా విషయమై కూడా అమెరికాది భిన్నమార్గంగానే ఉండేట్టుంది.

స్వంత యిండ్లపై కాంగ్రెసు పతాకలు

కాంగ్రెసువాదులకు టాండన్‌గారి సలహా

అలహాబాదు, జనవరి 30: స్వాతంత్ర్య దినోత్సవమునాడు బులంద్‌షహర్‌లో స్వంత యిండ్లపై చాలా మంది జాతీయ పతాకలు నెగురవేసిరని యు, వానిని అధికారులు లాగివేసిరనియు యిచ్చటికి వార్త వచ్చినది. యూనోలో గూడ యిట్లే జరిగెను. అచ్చట స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున యింకా కొన్ని నియమ నిషేధములు గూడ విధింపబడెను.

ఇందు విషయమై బులంద్ షహర్ కాంగ్రెస్‌వాది సలహాకోరగా రాష్ట్రీయ కాంగ్రెస్ ప్రతినిధిసభ అధ్యక్షుడగు శ్రీపురుషోత్తమదాసు టాండన్‌గారు అయన కు ఈ క్రింది తంతివార్త పంపెను. స్వంత యిండ్లపై జాతీయపతాక నెగురవేయుట న్యాయ సమ్మతమైనది. ఎవ్వరును దానినడ్డుపెట్టవీలులేదు. తిరిగి పతాకల నెగురవేయుడు. ఆ. ప్రె.

ఆజ్ఞోల్లంఘనకు కాంగ్రెస్ వాదులపై కేసు

న్యూఢిల్లీ, జనవరి 30: స్వాతంత్ర్య దినమునాడు పదిమందికంటె యెక్కువ మందికలిసి సభచేయరాదను ఉత్తరువును ఉల్లంఘించినందులకు ఆడిషనల్ మేజిస్ట్రేటు 10 మంది కాంగ్రెస్‌వాదులపై ఛార్జి బనాయించెను. ఖుర్షీరామ్ తప్పక్కనవారందరు తాము నేరస్థులం కామని వాదించిరి. 'వుద్దేశ్యపూర్వకముగానే నేను పత్తరువు నుల్లంఘించితిని. వుత్తరువు నల్లంఘించెదనని నేను డిప్యుటీ కమిషనరుకు ముందుగా లేఖ వ్రాసియుంచితిని. పతాకను నేను తీసికొని వెళ్లితిని' అని ఖుర్షీరామ్ గారు చెప్పిరి.

ముద్దాయిలు జనవరి 26 వ తేదీన సభ చేసి వుత్తరువుకు విరుద్ధముగా జాతీయ పతాక నెగురవేసిరనియు, స్వాతంత్ర్య ప్రతిజ్ఞను చదివిరనియు ముగ్గురు ప్రాసిక్యూటర్ సాక్షులు చెప్పిరి. కేసు ఫిబ్రవరి 22 తేదీకి వాయిదావేయబడినది.

7 గురు ముద్దాయిలను మేజిస్ట్రేటు జామీనుపై విడుదలచేసెను. (అ. ప్రె)

పంజాబు జైళ్లలో జనసమ్మర్దము

లాహోరు, జనవరి 30: పంజాబు చెరసాలలో జనసమ్మర్దము హెచ్చుగా నుండుటచే మొదటి 5 సం॥ ముల ప్రణాళిక ననుసరించి క్రొత్త చెరసాలలను నిర్మింప బ్రిటిషు ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారు. ప్రస్తుతం చెరసాలలలో 21 వేల మంది ఖైదీలున్నారు. కాని వారిలో 16 వేలమందికి నూడ తావు చాలదు. యెక్కువగా నున్నవారిని ప్రస్తుతము శ్యాంపులతో నుంచుచున్నారు.

లిస్టోవెల్ విడాకులు

లండన్, జనవరి 30: లార్డ్ లిస్టోవెల్ (భారత రాజ్యాంగ ఉపకార్యదర్శి) వ్యభిచరించినాడనే నేరం పెట్టి ఆయన భార్య విడాకులకు దావా వేయగా నేరం ఋజువైనందున కోర్టువారు తీర్పు రుసు అమెకు ఒప్పగించి ఖర్చులు మంజూరు చేశారు.

గంటలపంచాంగం

తారణ సం॥ మాఘ బ॥ చతుర్థి 1945 సం॥ ఫిబ్రవరి 1 గురువారం
సు॥ చ సా 5-23 ఉ ఫ రా 11-27 వర్జ్యం లేదు.
బ॥ పంచమి ఫిబ్రవరి 2 శుక్రవారం
బ॥ పం సా 7-51 హ రా 1-51 వర్జ్యం ఉ 8-39 మొ 10-15 వ.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ బ॥ చతుర్థి
గురువారము

భారత స్వాతంత్ర్యం: అమెరికా వైఖరి

అమెరికా యుద్ధంలో అడుగు పెట్టినది మొదలు పరాధీన ప్రజా హృదయంలో ఆశాంకురాలు అనలువేసిన మాట వాస్తవం. అట్లాంటికు ప్రణాళిక ద్వారా అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టు యావత్ప్రపంచానికీ చతుర్విధ స్వాతంత్ర్యాలను ప్రతిపాదించడం మొదటిది. ఉదారాశయులైన వెండల్ విల్కీవంటి అమెరికా రాజ్యాంగవేత్తలు ఆసియాజాతుల పట్ల సానుభూతిని ప్రకటించడం రెండవది. యుద్ధం సమాప్తమయ్యేంతవరకు కూడా ఆగక, అమెరికా ప్రభుత్వం ఫిలిపీను ప్రజలకు తక్షణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించడం మూడవది. లూయి ఫిషర్, పెరల్‌బక్, లీఖ్యూటంగ్ మొదలైన ప్రఖ్యాత రచయితలయొక్కా, పత్రికా నిర్వాహకులయొక్కా సంతత స్వాతంత్ర్య ప్రచారం నాల్గవది. వీటన్నిటి ద్వారా, భారతదేశంతోబాటు ఆసియాఖండస్థులైన తక్కిన పరాధీన జాతులవారంతా అమెరికా యుద్ధాశయాలను సదుద్దేశంతో స్వీకరించటానికి అవకాశం కలిగింది. రూజ్వెల్టు అధ్యక్షునితరపున భారతదేశానికి రాయబారులుగా అరుదెంచిన కలనల్ జాన్సను, విలియం ఫిలిప్సుగార్లు ప్రత్యేకం భారత పరిస్థితులను గురించి వెల్లడించిన అభిప్రాయాలు అమెరికా ప్రజలకే గాక యావత్ప్రపంచానికీ కనువిప్పయి, భారతదేశంలో బ్రిటిషు విధానంయొక్క నిజస్వరూపాన్ని బయటపెట్టినవి.

భారతస్వాతంత్ర్యాన్నిగురించి అనధికార ప్రజాభిప్రాయం ఇంత బాహాటంగా ప్రకటితమైనప్పటికీ, అమెరికా ప్రభుత్వం మాత్రం భారతసమస్యపట్ల సాధికారంగా తన వైఖరిని ప్రకటించలేదు. అట్లాంటికు ప్రణాళిక భారతదేశానికి వర్తించదనీ, ఇండియా విషయమై అమెరికా ప్రసక్తి కలిగించుకొనవలసిన అవసరం లేదనీ, చర్చిల్ మొదలైన బ్రిటిషు ప్రభుత్వాధికారులు చేసిన హెచ్చరికలను రూజ్వెల్టు మౌనంతో దిగమింగటమేగాక, మీడుమిక్కిలి అట్లాంటికు సూత్రాలు ఆదర్శాలేగాని, సత్వభాను ప్రేయాలు కావని ఆడినమాటలు ఆస్వతంత్ర జాతులకు తీవ్రమైన ఆశాభంగం కలగజేసినవి.

ప్రస్తుతం అమెరికా నాలుగు మూలలా భారత స్వాతంత్ర్య సందేశాన్ని వ్యాపింప జేస్తున్న శ్రీయుత విజయలక్ష్మిపండిటుగారు ఇదే అభిప్రాయాన్ని ఇటీవల జాషింగ్టనునుంచి వెలిబుచ్చుతూ, భారత సమస్యను పరిష్కరించి అమెరికా ప్రభుత్వం వెంటనే తన వైఖరిని స్పష్టంగా ప్రకటించవలెనని కోరారు. గత నెల 29 తేది వాషింగ్టను నగరంలో జరిగిన భారత స్వాతంత్ర్య దినోత్సవ సభలో కారాగార బద్ధులైన భారతనాయకులను వెంటనే విడుదలచేయవలెననిన్నీ, అట్లాంటికు సూత్రానుగుణ్యంగా భారత స్వపరిపాలనను స్థాపించవలెననిన్నీ, అమెరికా ప్రభుత్వం మిత్రరాజ్యమైన బ్రిటిషు ప్రభుత్వానికి పై విధంగా తమ ఆశయాన్ని తెలియజేయవలసినదనీ తీర్మానించారు.

ఇందుకు సమాధానమో అన్నట్టు అమెరికా ప్రభుత్వ సహాయకార్యదర్శి జోసెఫ్ గ్రూగారు 29వ తేదీనే పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, భారత పరిస్థితులను అమెరికా ప్రభుత్వం సానుభూతితో తిలకిస్తున్నదనీ, సమస్యాపరిష్కారానికి తోడ్పడేటందుకు అమెరికా సంసిద్ధంగానే వున్నదనీ, బ్రిటిషువారితోనూ, భారత ప్రజలతో కూడా అమెరికా అత్యంత స్నేహబద్ధమై వున్నదనీ, యుద్ధప్రయత్నంలో పాల్గొనటంవల్ల ఈ మైత్రి మరింత బలపడిందనీ ప్రకటించారు. ఇంతదనుక అర్ధాంగీకారసూచకమైన మౌనవ్రత మవలంబిస్తున్న అమెరికా ప్రభుత్వం ఇంతటనైనా తన అభిప్రాయాన్ని బహిరంగపరచడం కొంత మేలే. కాని, అమెరికా ఇంతకంటె అసందిగ్ధంగానూ, విపులంగాను తన అభిప్రాయాన్ని ప్రకటించినట్లయితే భారతీయులు సంతసించేవారు. అమెరికా రాజ్యాంగవేత్తలనేకులు పలుమారు చాటిన యుద్ధాశయాలకు గాని, రూజ్వెల్టు ప్రకటించిన చతుర్విధ స్వాతంత్ర్యాలకు గాని భారత ప్రజాశయం భిన్నంకాదు. శాంతి, స్వాతంత్ర్య సంస్థాపనమే ప్రస్తుత యుద్ధాశయమైనప్పుడు ప్రపంచంలో ఐదవపాలు జనాభా కలిగిన భారతదేశ స్వాతంత్ర్యం అందుకు విరుద్ధమా? స్వాతంత్ర్యం అవిభాజ్యమైనప్పుడు 40 కోట్ల భారతీయులు పరాధీనులై వుండగా, శేషించిన ప్రపంచం స్వాతంత్ర్య సుఖ మనుభవించడం సాధ్యమేనా?

ఆశయాలు, ఆదర్శాలమాట అటుంచి, ప్రస్తుతం అమెరికా యుద్ధావసరాలనైనా గుర్తించనక్కరలేదా? యుద్ధసంరంభంలో పాల్గొనటంవల్ల భారతదేశంతో తమ మైత్రి దృఢతరమైందనిజోసెఫ్‌గ్రూగారన్నారు. ప్రజల విశ్వాసం చూరగొనని జాతీయ ప్రభుత్వం లేకపోవటంచేత యుద్ధప్రయత్నానికి భారతసహకారం ఎంతలోపిస్తున్నదో విలియంఫిలిప్సుగారి లేఖలవల్ల ఇదివరకే విశదమైంది. కమాండర్ ఎడ్గార్ యంగ్‌గారు ఇటీవల మాంచెస్టరు సభలో మాట్లాడుతూ బర్మా యుద్ధంలో 14 వ సైన్యానికి చేరవలసిన సరఫరాలు యావత్తూ అమెరికా, ఇంగ్లండులనుంచే చేరుతున్నవనీ, ఇండియాయే వీటిని సరఫరా చేయగలిగిన యుద్ధ పరిస్థితి ఇప్పటికి ఎంతో అనుకూలంగా మారివుండేదనీ, టాంకులు, సౌకలు వగైరా యుద్ధపరికరాలను తయారుచేయలేని దుస్థితిని ఇండియాకు కలగజేయడంకంటే ఆంగ్ల పరిపాలనపై అభిశంసనం మరిలేదనీ, భారతదేశం యొక్క 40 కోట్ల జనాభాలోనుంచి యుద్ధములో బహుకొద్దిమంది చేరటానికి కూడా భారత ప్రజాశయాన్ని పాలించకపోవటమే కారణమనీ చెప్పారు. కాబట్టి స్వార్థంకోసంగాని, పరార్థంకోసంగాని, ఏ విధంగా జూచినా భారత స్వపరిపాలనను స్థాపించి, భారత ప్రజలను తృప్తిపరచటం మిత్రరాజ్యాల ముఖ్యకర్తవ్యం. అమెరికా వెంటనే ఇందుకు పూనుకుంటుందో లేక ఆకునగాని, పోకనగాని అందని అభిప్రాయ ప్రకటనలతో తృప్తిచెందుతుందో చూడాలి.

చర్చిలు రహస్యమైన ఒడంబడికలు వ్రాసికొన్నాడా?

కామన్సుసభలో ఘర్షణ

లండను, జనవరి 30: నేడు కామన్సు సభలో శ్రామిక పక్ష సభ్యులయిన రిచర్డ్ స్టోక్సుగారు ఒక అడ్జర్నమెంటు తీర్మానమును ప్రతిపాదిస్తూ యిలా వాదించారు:

బ్రిటిషు ప్రధానమంత్రి యిదివరకొక మారు ఇంగ్లాండునుంచి అన్యదేశాలకు వెళ్లి అక్కడ యితర రాజ్యాధిపతులతో సమాలోచనలు చేశారు. అట్టి సమాలోచనలయందు ఆయన రహస్యంగా ఏవిధమైన ఒడంబడికలను వ్రాసికొని రాలేదని బ్రిటిషు విదేశాంగ మంత్రియైన యీడెనుగారు 1943 సంవత్సరపు డిసెంబరు మాసంలో పార్లమెంటు సభలో ప్రసంగిస్తు అన్నారు. కాని, మార్షలు స్టాలినుతో ఒక ఒడంబడిక చేసికొని వచ్చానని చర్చిలుగారు అన్నారు. రష్యా రాజ్యము యొక్క పశ్చిమ సరిహద్దులను (అనగా పోలండు దేశం వద్ద) బలపర్చి రష్యా ప్రభుత్వం మార్పుచేసి కొనుటనుగూర్చి స్టాలినతో చర్చిలుగారు ఒక ఒడంబడిక చేసికొనడమైనదని చర్చిలుగారు అన్నారు.

ఎవాన్సుగారి యుపన్యాసం

కన్సర్వేటివు పక్ష సభ్యులైన సర్ ఆర్థరు ఎవాన్సుగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

స్టాక్సుగారు యీ విషయమై ఘర్షణ ప్రారంభించడం చాలా తుంటరితనంగా ఉంది. ఈ విషమ యుద్ధపరిస్థితిలో ప్రధాన మంత్రిని చిక్కులుపెట్టడానికి యీ విషయమునిప్పుడు వారు ప్రస్తావిస్తున్నారు. రేపు జరుగబోయే వాయక్రమము సమావేశంలో పోలెండు రాజ్య సమస్యయే చర్చింపవలసిన ముఖ్యాంశముగా ఉంది.

హాల్‌గారి ప్రత్యుత్తరం

విదేశాంగ వ్యవహారసహాయకార్యదర్శియగు జార్జిహాలుగారు పై ఉపన్యాసములకు ప్రత్యుత్తర మొసంగుచు యిలా చెప్పారట: ప్రధానమంత్రి చెప్పినమాటల విషయంలోను విదేశాంగకార్యదర్శి చెప్పినమాటల విషయములోను అనుమానాలు ఏమీ ఉండనక్కరలేదు. వారు యీ సభలోచేసిన ప్రకటనలకు నేను నేడు కొత్తగాచేర్చి చెప్పవలసిన దేమీలేదు. ప్రధానమంత్రి వోజరైన కొన్ని సమావేశములయందు బ్రిటిషుప్రభుత్వం కొన్నిరహస్యపు ఒడంబడికలను చేసికొనియున్నదనే సూచనవిషయంలో చర్చిలుగారు చెప్పిన మాటలు స్థిరాతురంగానే ఉన్నాయి. రహస్యపు ఒడంబడిక ఏమీన్నీ వ్రాసికొనబడలేదు. ఇటువంటి అత్యంత ముఖ్యమైన వ్యవహార విషయములందు ప్రభుత్వవర్గము వారియందు సభ్యులు ఎక్కువ విశ్వాసం ఉంచవలెనని నేను అభిస్తున్నాను నూతన ప్రపంచవిధాన నిర్ణయములో బ్రిటిషువారే ప్రార్థిగా జవాబుదారులని కొందరు ఆపోహపడుతున్నారు. బ్రిటిషువారు అమెరికా సహకారంతోను, రష్యా ఫ్రాన్సు సంప్రతింపులతోను, వ్యవహరిస్తున్నారు. పెద్ద పెద్ద వ్యవహారధోరణులను నిర్ణయించడంలో చిన్న దేశాలవారితో కూడా సమాలోచనలు చేస్తున్నాము.

ఈ చర్చ హాలుగారు పైచెప్పిన ఉపన్యాసంతో ముగిసిన వెంటనే ప్రభుత్వ ప్రతికూలపక్షసభ్యులైన సర్ రిచర్డ్ ఆక్లండుగారు లేచి మరొక తుపాను సభలో పుట్టించారు.

గ్రీస్ వ్యవహారములను గూర్చి చర్చిలుగారున్నూ విదేశాంగమంత్రియు యీడెనుగారున్నూ చేసిన ఉపన్యాసాలలో వారు నిజమును కప్పిపుచ్చి కపటంగా మాట్లాడిరని రిచర్డ్ ఆక్లండుగారు అన్నారు.

ఆక్లండుగారి ఆరోపణలను ఖండించుటకై చాలామంది సభ్యులు లేచారు. ఆకస్మాత్తుగా యీ తుపానుగాలి వీచినట్లుగా కొత్తఘర్షణ ప్రారంభమైంది.

విదేశాంగ సహాయకార్యదర్శియగు హాలుగారు యీచర్చలకు తిరిగి ప్రత్యుత్తర మివ్వవలెనని ప్రయత్నించారుగాని, సభ నిబంధనల ప్రకారం హాల్‌గారు తిరిగి ఉపన్యసించడానికి అవకాశం కలగలేదు.

సర్ రిచర్డు ఆక్లండుగారు యీ వ్యవహార విషయములు ఇంకోసారి తిరిగి ప్రస్తావిస్తామని చెప్పి ఆతతితో విరమించారు.

మాండలే ఆక్రమణకు అఖరి సన్నాహాలు

అరకాన్‌లో జపాన్‌వాళ్లకు దెబ్బపై దెబ్బ

న్యూఢిల్లీ, జనవరి 30: మాండలేను ఆక్రమించుకోవడానికి ఆఖరి సన్నాహాలు జరుగుతున్నాయి. మాండలే వశపడినంతనే ఒక ముఖ్యమైన రోడ్డు, రైలు, శాఖల కేంద్ర మిత్రసేనల చేతుల్లోకి వస్తుందన్న మాట. మాండలేవద్ద జపానువారు ఏదో అంతు తేలేవరకూ పోరాడడానికి ఉద్దేశిస్తున్నారన్నది తెలిసిందే. కాని మిత్రశౌర్యం, విమానబలం చాలా అధికంగా ఉన్నాయి మిత్రబలం ఎంత ఉందో తెలుసుకోవాలనే ఉద్దేశంతో జపానువాళ్ళు గస్తీవర్గాలు ఎక్కువగా జరుపుతున్నారు. ఐరావతిమీద స్థావరాలపై వాళ్ళు జరుపుతున్న దాడులు రోజురోజుకూ భీషణమౌతున్నాయి.

14 వ సైన్యబలగాలు కొయ్‌క్సీని ఆక్రమించుకొన్నాయి. దీనితో అని సగాంగ్ కు విమానమార్గాన 10 మైళ్లలోకి చేరాయి. ఐరావతిమీద స్థావరాలను వేగపరుస్తున్న పడమటి ఒడ్డు 20 మైళ్లు ఇప్పుడు ఈ బలగాలవశంలో ఉంది.

వైనాకు పోయేరస్తా సురక్షితం ఔతోంది.

అరకాన్‌నుంచి జపాన్‌వారు తప్పించుకుపోవడానికి ఒకేఒకమార్గం ఉంది. ఆ మార్గం ఉపయోగంలో ఉండేలా చేసుకొనేందుకు వాళ్లు తెగించిపోట్లాడుతున్నారు. కాని 25 వ భారతీయదళం వాళ్లమీద దెబ్బమీద దెబ్బతీస్తోంది.

కలడాన్‌నదికీ, క్యూబాన్‌కు ఉత్తరంగాఉన్న బలగాలకూ మధ్య భారతీయ బలగాలు చకచకా, యుక్తిగా, ముందుకు పోతున్నాయి.

లూజాన్లో త్వరలోనే బ్రహ్మాండ యుద్ధం

టోకియో రేడియో ప్రకటన

లండన్, జనవరి 30: ఫిలిప్పీన్‌లో ఇదివరకెన్నడూ ఎరుగనంత గొప్ప యుద్ధం లూజాన్ మైదానంలో జరుగనున్నదని టోక్యో రేడియో ప్రకటించింది. లూజాన్ యుద్ధం త్వరలోనే అటో ఇటో తేల్చేదిగా పరిణమిస్తుందని కూడా ఆ రేడియో ప్రకటించింది.

లూజాన్లో అమెరికన్లు కిప్పుడు ఒక యంత్రదళం, ఒక కాల్బలదళం ఉంది. ఈ దళాలు మణిలా దిశగా దక్షిణానికి పోతున్నాయి. మణిలాలోకి కొత్త సేనలను చేర్చడానికి జపానువాళ్లు ప్రయత్నిస్తూనే ఉన్నారు.

అమెరికను లూజాన్ పడమటివైపున జామీ బేల్స్‌లో దిగారని మెకార్థర్ కార్యాలయి ప్రకటన. ఈ ప్రదేశం శాన్ ఫెర్నాండోకు సరిగా పడమటన ఉన్నది. ఇక్కడ దిగిన బలగాలు శాన్‌మార్ సెలినో, కాస్టెల్లిజాస్‌గుండా పోయి సుబిక్ అఖాతం మీది ఒలాంగపోకు 10 మైళ్ళ చేరువకు చేరాయి.

'జపాన్‌ను ఓడిస్తేగాని శాంతిలేదు'

ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ డ్యూక్ ఆఫ్ గ్లస్టర్ సందేశం

కాన్బెర్రా, జనవరి 30: డ్యూక్ ఆఫ్ గ్లస్టర్ ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ పదవిని స్వీకరిస్తూ దేశానికి ఈ దినున సందేశం ఇచ్చాడు: ఆస్ట్రేలియా చుట్టుపట్లగల యుద్ధరంగాల నన్నిటినీ నేను దర్శించి కలచుకొన్నాను. జపాన్‌వాళ్ల యుద్ధపద్ధతులు క్రూరమైనవి. అమానవమైనవి. నిర్దాక్షిణ్యమైనవి. ద్రోహమైనవి. వాళ్లను పట్టుపెట్టితేగాని, వాళ్ల దేశాన్ని ఆక్రమించుకొంటేగాని ఆస్ట్రేలియన్లకు శాంతిఉండదు.

ఐవోజిమా, హాచిజో దీవులపై దాడులు

వాషింగ్టన్, జనవరి 30: జపానువారి వశంలోవున్న బోనిను ద్వీపసముదాయంలోని ఐవోజిమాపై కరియానా దీవులలోని భారీ గాలికోట విమానాలు పట్టపగలు దాడిచేశాయి మార్కస్ దీవికూడా దాడికి గురి అయింది.

టోకియో అఖాతం ముఖద్వారంనుంచి దక్షిణంగా ఉన్నదీవుల సమూహంలోని హాచిజోదీ పైకూడా దాడి జరిగింది.

ఆక్రమిత చైనాలో జపానువారి రాకపోకల మార్గాలపై దాడులు

చుంకింగ్, జనవరి 30: ఆక్రమిత చైనాలోని జపానువారి రాకపోకల మార్గాలపై మిత్ర విమానాలు తీవ్రమైన దాడులు జరుపుతున్నాయి.

ఇటలీ పరిస్థితిలో మార్పులేదు

రోమ్, జనవరి 30: ఇటలీ రంగపరిస్థితిలో మార్పేమీలేదు. గస్తీవర్గాలు చురుగా జరుపుతున్నాయి. మిత్రవిమానాలు పాలోయిలోని లక్ష్యాలపై దాడులు చేశాయి. శత్రువులవి 4, మిత్రులవి 7 విమానాలు నష్టమైనాయి.

హిట్లర్ ఉపన్యాసం

1వ పేజీ తరువాయి

విధినశించవల్ల నాశనమై పోతూన్నారు. అయితే నేం, ఎన్ని అవాంతరాలువచ్చినా, ఎన్ని విషమపరీక్షలు కలిగినా ఈ దుస్థితిని తొలగించితీరుతాము. 1933 జర్మన్ ప్రజలు నొప్పపరిహారాన్ని పొందివారు వర్సేల్స్ సంధినాటి జర్మనీయే అయితే అదియానుండి బయలుదేరే బ్రహ్మాండమైన తుపానుతో యూరప్ అంతా పూర్చుకుపోయివుండేది." అని హెచ్చరిస్తూ 1933 తరువాత జర్మన్ ప్రజల ప్రతిఘటనశక్తి అపారంగా పెరిగిపోయిందన్నాడు. ఈ ప్రతిఘటన శక్తివల్లనే జర్మనీకి అంతిమవిజయం లభించి తీరుతుందని హామీ ఇచ్చినాడు.

యూరప్‌నుఒక సమవ్యాధిపట్టుకుందనీ, అన్ని రాజ్యాలూ చేరి దాన్ని ప్రతిఘటించక పోతే ఆ వ్యాధి కాహుతి ఐపోతవన్నాడు. జర్మనీని రక్షించడానికి జరుగుతూవున్న ఈ ప్రచండ సంగ్రామంలో ఏక్కడా ఆగడం అనేది ఉండకూడదన్నాడు. తానిదివరలో చెప్పినదో స్మాన్నే తిరిగి చెపుతున్నానంటూ ఇలా అన్నాడు: "బోల్షివిజాన్ని బ్రిటన్ సౌమ్యంచేయలేదు; పరిగడా అసలు బ్రిటనూ, ఇతర ప్రజా స్వామ్యాలూ ఈ దుష్టశక్తుల ప్రాపకానికి లొంగిపోతాయి. మిత్రరాజ్యాల హామీలను నమ్మిన చిన్నరాజ్యాలన్నీ సర్వనాశనానికి తయారవుతూ వున్నవి. ఇది అనివార్యం. జర్మనీమాత్రం ఇలాంటి విధికృతాన్ని అనుభవింపదు. 12 సంవత్సరాల క్రితం మనం సాధించిన విజయంవల్ల అంతమటుకు రూఢి అయింది. మన విరోధులు ఏ తంత్రం పన్నినా, ఏమిచేసినా బోల్షివిక్కు విజయంవల్ల కలిగే ఫలితాలు మాత్రం వీటన్నిటికంటే ఘోరంగా వుంటాయి.

భగవదేచ్ఛ

"తన జీవితంలో తన ప్రజలను రక్షించడానికి యెన్ని ప్రమాదాలనైనా సరే ఎదుర్కొని పోరాడుతూవున్న వ్యక్తిని భగవంతుడు ఎన్నటికీ వదలివేయడనే సంకల్పంతోటి నా ప్రజలకోసరం పోరాడుతూవుంటాను.

"జర్మన్ ప్రజలు ఎంతటి త్యాగానికయినా సిద్ధంకావాలి. తన ప్రాణాన్ని, రణరంగంలో అర్పించడానికి ప్రతిజర్మన్ పౌరుడూ తయారుకావాలి. పట్టణవాసులు ఈ యుద్ధానికి ఆ యుధాలను తయారుచేయాలని కోరుతూవున్నాను. సైనికులకూ కార్మికులకు ఆహారపదార్థాలను రైతులు తయారుచేయాలని కోరుతూవున్నాను. అడవారు అంతా ఈ పోరాటాన్ని బలపరచాలి. ప్రత్యేక విశ్వాసంతో జర్మన్ యువకులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

(రాయిటర్)

పశ్చిమరంగం

1వ పేజీ తరువాయి

కంటె తక్కువ దూరంలో వుంది. సప్తమసేన రంగంలో పరుగు మూడోనాడుకూడా ప్రశాంతంగానే యుండెను. కాని ఫ్రెంచి ప్రథమసేన కోల్మార్ ఉత్తరాన, రైను వైపునకు తోసుకొని పోసాగెను. అక్కడికి దక్షిణానగల జర్మన్‌బలాలను వేరుపరచడమే యీదాడి ఉద్దేశం. కోల్మార్ రంగాన జర్మన్ స్థావరానికి దక్షిణపార్శ్వములో మల్‌హౌసుకు పశ్చిమంగానున్న సెర్నే బహుశా పరిపక్షికమై యుండవచ్చు. ఫ్రెంచిసేనలు యీ పట్నానికి ఒక కీలోమీటరు దూరం లోపుగా నున్నయి.

కోల్మార్ కాలువ ఆవల మిత్రస్థావరం

ప్రథమ ఫ్రెంచిసేన కోల్మార్ పట్నానికి యీశాన్యంలో కొన్ని కిలోమీటర్ల దూరమున కోల్మార్ కాలువనుదాటి తీవ్ర పోరాటంమీద మూడు గ్రామాలను ప్రవేశించింది. జర్మనీనుంచి కోల్మార్‌కు గల ప్రధాన సప్లయి మార్గం మీదికి మిత్రబలాలు యిపుడు కమ్ముకొని పోతున్నాయి.

ఆ సప్లయిమార్గం భేదింపబడ్డదనియే ఎంచవచ్చు. అక్కడికాలువ ఆవల మిత్రబలాలు స్థావరం చేసికొని రమారమి 1½ మైలు లోతుకు వెళ్లియున్నాయి. ఈ బలాలను వుత్తరం నుంచి జాడిచేస్తున్న బలాలను, కోల్మార్ కోటను యిపుడు దాపాపు పూర్తిగా చుట్టుముట్టి యున్నాయని చెప్పవచ్చు. ఫ్రెంచి బలాలు కోల్మార్ కోటకు ఉత్తర భాగంలో తుపాకికాల్పు దూరమున నున్నయి. యిక్కడనుంచి వారు రైనునది గట్టుమీద స్థావరములను ఏర్పరుచుకోగలిగి యుండుటచే కోల్మార్ రంగానగల జర్మనులకు ఉపద్రవం హెచ్చుతోంది. వారా నగరమును విడిచిపోతారో లేక అక్కడే ఉండి పోరాడ్తారో చూడాల్సి ఉంది.

బ్రిటిషు నౌకాచర్యలు

వాల్చెరన్ ఉత్తరానగల దీవులమధ్య బ్రిటిషుయుద్ధనౌకలు చిన్నయుద్ధనౌకలు సాగిస్తున్నాయని బ్రిటిషునౌకాధిపతి యీనాడు తెలిపాడు. (రాయిటరు.)

మరణ సుంకాలు

పార్లమెంటులో బిల్లు

ఢిల్లీ ప్రభుత్వానికి అధికారం

లండను, జనవరి 30: మరణసుంకాలు విధించుటకు ఢిల్లీప్రభుత్వానికి శాసనాధికారం యిచ్చేనిమిత్తమై ఇండియా చట్టమొకటి పార్లమెంటు సభలో ఇండియా సహాయ కార్యదర్శి లిస్టోవెల్ ప్రభువుగారిచే ప్రతిపాదింపబడెను.

ఎవరైనా మరణించినమీమట వారిఆస్తి వారసులకి సంక్రమించునపుడు సదరు ఆస్తి ఎవరికి సంక్రమించిందో వారు ఒక సంకమును గవర్నమెంటుకు చెల్లించాలి. ఇటువంటి ఆస్తిసంక్రమణ సుంకమును వసూలు చేయుటకై ఢిల్లీ ప్రభుత్వానికి రాష్ట్రీయ ప్రభుత్వాలకు అధికారమొసంగుచూ ఎప్పుడు యీ ఇండియా చట్టం పార్లమెంటులో ప్రతిపాదింపబడ్డది. ఈయుద్ధంవల్ల ఇండియా ప్రభుత్వానికి ద్రవ్య సంబంధమైన వత్తిడి ఎక్కువైంది.

కనుక అమలులో ఉన్న పన్నులతోపాటు మరణ సుంకములు కూడా విధించి వసూలుచేయవలసిన అగత్యము ఢిల్లీ ప్రభుత్వానికి ఏర్పడిఉన్నది. ఇటువంటి పన్నులు వేయడంవల్ల ద్రవ్య వంతులవద్ద ఉన్న ధనమును కొంత రాబట్టుటకు వీలౌతుంది. వారికి గల కొనుగోలుశక్తి కొంత తగ్గి దేశంలో ఉన్న హెచ్చు ధరలు యింకా హెచ్చకుండా నిగ్రహించడానికి వీలౌతుంది. ఈవిధంగా దేశంలో ద్రవ్యోల్బణంవల్ల కలిగే ప్రమాదములు సంభవింపకుండా చేయడానికి సాధ్యమౌతుంది, అని సదరు ఇండియా బిల్లును పార్లమెంటులో ప్రతిపాదిస్తూ ఇండియా సహాయ కార్యదర్శి లిస్టోవెల్ ప్రభువు అన్నాడు. ఈ మరణ సుంకములను విధించుటకు ఒకచట్టమును ఇండియా ప్రభుత్వంవారు యీ మార్చినెల దాటకపూర్వమే శాసింపదలంచి యున్నారు. మార్చినెల గడువుదాటినయెడల యీ మరణసుంకములను విధించుటకు యింకో సంవత్సరంవరకు సాధ్యపడదు. కాబట్టి యీ ఇండియా బిల్లును త్వరలోనే పార్లమెంటువారు ఆమోదించి శాసింపవలెనని కోరుచున్నాను. ఇండియాబిల్లులోని 1 వ క్లాజులోని 1 వ సబ్‌సెక్షను ప్రకారంగా స్వయసాయే తరములైన ఆస్తులకు సంక్రమణ సుంకములను విధించుటకు క్రొత్త అధికారము కేంద్రప్రభుత్వానికి కల్పింపబడుచున్నది. వ్యవసాయి సంబంధమైన ఆస్తులనిమయంలో యీ సుంకములను విధించుటకు శాసనాధికారము రాష్ట్రీయ ప్రభుత్వములకు కల్పింపబడుచున్నది. రెండో సబ్‌సెక్షను ప్రకారంగా రాష్ట్రీయప్రభుత్వాలకు విభాగించబడిన కేంద్రప్రభుత్వ సుంకముల జాబితాలో మరణసుంకాలు కూడా చేర్చడమైనది ఈ రెండు సబ్‌సెక్షనులే యీబిల్లుయొక్క ముఖ్య సారాంశముగా ఉన్నాయి.

కార్మికపక్ష సభ్యుడైన స్ట్రాబోల్గి ప్రభువు ఉపన్యసిస్తూ ఇండియా ప్రభుత్వ చట్టంలో ప్రమాదవశాత్తుగా ఏర్పడిన ఒక లోపమును యీ చట్టము నివర్తిచేయుచున్నదని చెప్పి ప్రతిపాదనను సమర్థించిరి. సభలో యీ చట్టముయొక్క ద్వితీయ ప్రతిపాదన కూడా ఆమోదింపబడెను. (రాయిటరు.)

రష్యాయుద్ధం

1 వ పేజీ తరువాయి

బలటాన్ సరస్సుడాన్యూబ్ నదిమధ్య సోవియట్ ఎదురుదాడులు జరుగుతూవున్నవని జర్మను సైనిక ప్రకటన తెలుపుతూవుంది. పై దిక్కులా, ఓడర్‌ల మధ్య సోవియటులు గావించిన ఎదురుదాడులను జర్మనులు తిరస్కరిస్తేసినారు. ఓబ్రా రంగంలో పశ్చిమంగానూ, నెజ్జిన్ ఉత్తరంగా డ్రీసన్ సమీపంలో తీవ్రయుద్ధం సాగుతూవుంది. విస్టులా కింది భాగంలో మారిన్‌బర్గు ఎల్బింగ్‌ల మధ్య జర్మన్ దళాలు నోగంటును చేసినవి. తూర్పు ప్రష్యాలో పశ్చిమంగా జర్మనులు ఎదురుదాడులు సాగించుచున్నారు.

బర్లిన్ రక్షణల మొదటి శిబిరం ఓడర్ నదిపై నున్న ఫ్రాంక్‌ఫర్టు. మార్షల్ జుకోవ్ సేనలు ఈ దిశగా ప్రచండవేగంతో పురోగమిస్తున్నవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. బర్లిన్ పై సాగుతూవున్న దాడి కేవలం టాంకుదళాల వల్లనే జరుగుతూవుంది. జర్మన్ ప్రతిఘటన మహా దారుణంగావుంది. నిలబడి పోరాడుతూవున్నారు జర్మన్ సైనికులు. అయినా సోవియట్ సేనలకు కొంత ప్రదేశాన్ని వదలక తప్పడంలేదు. జుకోవ్ సేనల నెదిరించడానికి ప్రత్యేక సేనలను పంపుతూవున్నారు. అయితే మాస్కో స్టాలిన్‌గ్రాడ్ యుద్ధాల్లో ఆరితేరిన సోవియటు దళాలనే ఉపయోగిస్తున్నారు రష్యనులు.

జనరల్ పెట్రోవ్ సేనలు. త్వరలోనే దక్షిణ జర్మనీపైనా, వియన్నా, ప్రాగ్‌ల మీదా పెద్ద యెత్తు విశృంఖలతో తయారవుతూ వున్నాయి. మార్షల్ కోనేవ్ రంగంలో త్వరలోనే పెద్ద సంఘటనలు జరుగవచ్చును. (రాయిటరు.)

ఎట్లైతే వార్తలు

స్టేటు కౌన్సిలు ఓట్లలెక్క

చెన్నపురి, జనవరి 31:

స్టేటు కౌన్సిలుకు ఈ మధ్య జరిగిన ఎన్నికలలో ఓట్లు ఫిబ్రవరి 5 పోర్టు సెంట్ జార్జిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లెక్కపెడతారు. ఈ లెక్కింపు రెండు రోజులు పడుతుందనుకుంటున్నారు.

ఆకస్మిక ప్రమాదాలు

తిరవళ్ళిక్కేణి నివాసి కృష్ణమాచార్ (70) అను నామె జట్కాబండిలో పోతూ ఉండగా దానిని ఒక మోటారు లారీ యీ ఉదయం వెళ్లింగుటను వంతెన మీద డీకొన్న మూలాన ఆమెకు గాయాలు కలిగినవి. ఆమె చికిత్సకుగాను జనరలు ఆసుపత్రిలో చేర్చబడింది.

ట్రాము బండిని దినుకూ ఉండగా మోటారు లారీ తగిలి గాయపడిన వెంకటాచలం (58) అను వ్యక్తి జనరలు ఆసుపత్రిలో చేర్చబడెను.

ప్రయాణికుడు విద్యుచ్ఛక్తి రైలును ఊడ్చడం

పల్లావరం నివాసి శంకరంపిళ్ల విద్యుచ్ఛక్తి రైలు సీజను టికెటుకల వ్యక్తి ఈ దినం చీపురు పుచ్చుకొని పల్లావరం స్టేషనులో విద్యుచ్ఛక్తి రైలుబండిని ఊడ్చడం చూచి ప్రయాణికులు ఆశ్చర్యపడ్డారు. బండ్లను పరిశుభ్రంగా నుంచుమని ప్రయాణికులు అధికారులను కోరిననూ వారు పెడచెవి పెట్టినందున అధికారుల చర్యకు అసమ్మతి సూచించేందుకు యితడీపని మొదలుపెట్టాడట. అధికారులు రైళ్లను సరిగా ఊడ్చించి పరిశుభ్రంగా నుంచేవరకు యితడు ప్రతిరోజు యీ విధంగా చేయనెంచి యున్నాడని తెలుస్తోంది.

రైలుపెట్టెలలో దీపాలు

ఎం. ఎస్. ఎం. రైల్వే బొంబై రాజధాని సలహాసంఘం 26 తేదీ మద్రాసులో జరిగింది రైలుపెట్టెలలో దీపాలు వెలిగించటానికి బబ్బుల సప్లయి తక్కువగా ఉంటం, బబ్బుల దొంగతనం ఆటంకమన్నారు. అయినా ఇబ్బంది తొలగించటానికి యత్నిస్తున్నామని అధ్యక్షులన్నారు. పెట్టెలు శుభ్రంగా ఉంచే అవసరాన్ని గూడా సభ్యులు చెప్పారు.

ఏ. ఆర్. పి. ఫయిర్మానుకు శిక్ష

మదరాసు, జనవరి 29: బి. ఆండ్ సి. మిల్సుకు చెందిన యన్. పణ్ముగం అను ఏ. ఆర్. పి. ఫైర్మాను కవాతు చేస్తూన్న సమయంలో తనపై అధికారుల ఆజ్ఞలను విధేయతతో పాలించలేద

స్వాతంత్ర్యదినోత్సవాలు

(మా విలేఖరుల వద్దనుండి)

బందిపాలెంలో

శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్యగారి అధ్యక్షతను స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది.

పోచంపల్లిలో

పోచంపల్లి గ్రామంలో షేక్ సర్దార్ సాహెబ్‌గారు జాతీయపతాకాన్ని ఎగవేసి ప్రమాణం కైకొన్నారు.

నిమదవోలులో

స్వాతంత్ర్యోత్సవం సందర్భంలో ఇక్కడ ఊరేగింపులూ, సభలు చేయరాదని నిషేధం ఉండడంవల్ల స్థానిక కాంగ్రెస్ వారు ఎవరి ఇళ్లలో వారు స్వాతంత్ర్య ప్రమాణాలు తీసుకొన్నారు.

చోడువుగల్లులో

జాతీయ హిందీ పాఠశాలలో స్త్రీలు, విద్యార్థులు, జాతీయ పతాకాన్ని ఎగరేశారు. స్వాతంత్ర్య ప్రమాణాన్ని కైకొన్నారు.

నగరిలో

పుత్తూరు తాలూకా నగరిలో యువజన సేవాసంఘ భవనంలో శ్రీ కె. ఆర్. కుమారస్వామిరెడ్డిగారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ప్రమాణం కైకొన్నారు. శ్రీ ఆత్మకూరి నాగేశ్వరరావుగారు, మరి ఇతర ప్రముఖులు హాజరైనారు.

కొణకంచిలో

కొణకంచి సెంటర్ కాంగ్రెసు సమితి పక్షాన ఆంధ్రకేసరీ భవనంమీద శ్రీ కోయ రంగనాయకులుగారు జాతీయపతాకం ఎగరేశారు. శ్రీజనముల రామగోవిందకర్మగారు ప్రమాణపత్రం చదివారు.

మాడలలో

పత్తేనపల్లి తాలూకా మాడలగ్రామ చావడివద్ద జాతీయజండా ప్రతిష్ఠాపన జరిగింది. 400 మంది స్త్రీ పురుషులు వచ్చారు. మాదల వీరభద్రరావుగారు అంతా కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరుపాలని ఉపన్యసించారు.

చిత్తూరులో

చిత్తూరు, జనవరి 26: ఈ రోజు ఉదయం కాంగ్రెసువాదులు కాంగ్రెసు భవనమందు జేరి స్వాతంత్ర్యదినోత్సవము జరిపిరి. స్వాతంత్ర్య ప్రమాణ పత్రాన్ని చదివారు.

వణుకూరులో

జాతీయ పతాకాన్ని ఎగరేసినందుకుగాను సుంకర సుబ్బారావు, గొడవర్తి వెంకట కోటయ్య, కంఠంసేని శివరావు, రాని మురహరిగారలు అరెస్టుచేయబడిరనీ, సబ్ జెయిలుకు దుంచబడినారనీ వీరికి తొమ్మిది రోజులు రిమాండుకూడా ఇచ్చారనీ తెలుస్తున్నది.

బందరులో

చరఖా సంఘంవారు ఖాదీ విద్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరేసి, స్వాతంత్ర్య ప్రమాణాన్ని కైకొన్నారు. జాతీయ సేవాసంఘంవారి యాజమాన్యాన ఆంధ్ర కేసరి ఆఫీసులో జాతీయ పతాకోత్సవం జరిగింది. స్వాతంత్ర్య ప్రమాణం తీసుకొన్నారు.

ఉన్నవలో

స్వాతంత్ర్యవార సందర్భంలో ఉన్నవ గ్రామంలో బహిరంగసభ జరిగింది. సభికులు వి. వి. రమణారావుగారు అధ్యక్షత వహించారు. యం. బాలసుబ్రహ్మణ్యం, పి. వి. సుబ్బారావుగారలు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి ఈ 16 సంవత్సరాలలో మన జాతీయోద్యమాభివృద్ధిని గురించి మాట్లాడారు.

గుంటుపల్లిలో

కొండపల్లికి సమీపంలో ఉన్న పై గ్రామంలో రామాలయం ధ్వజస్తంభానికి జాతీయపతాకాన్ని కట్టి గందన మాచరించే సమయాన శ్రీ పేదర్ల వేణుగోపాలరావు, జానపూడి వెంకటరత్నం, మరి ముగ్గురు యువకులూ కొండపల్లి సబ్ ఇన్‌స్పెక్టరుగారిచే అరెస్టు చేసి కొంపబడి బెజవాడ సబ్ జెయిలుకు తీసుకుపోబడ్డారు.

చినవింద్రకోలనులో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో శ్రీ పచ్చవట్ల చినసత్తిరాజుగారు స్వరాజ్యపతాకము ఎగరేస్తుండగా గ్రామ మున్సబు అడ్డగించిరి. ఐనా చినసత్తిరాజుగారు పతాక వందనోత్సవాన్ని జరిపిరి. మర్నాడు భీమవరంనుంచి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాడవల్లి శ్రీ చినసత్తిరాజుగారిని అరెస్టుచేసి భీమవరం తీసుకెళ్లారు. కరపత్రాలు పంచిపెట్టిన శ్రీ నడింపల్లి సోమరాజుగారు అప్పుడు గ్రామంలో లేనందున వారిని భీమవరంవచ్చి హాజరుకమ్మని చెప్పారు.

వెలుగోడులో

తూర్పు గోదావరిజిల్లా వెలగ్రోడు గ్రామంలో స్వాతంత్ర్యవార సందర్భంలో ఏలూరు కాంగ్రెసు ఎసెంబ్లీవారు యింటింటా తిరిగి విశాఖజిల్లా కరువునిధికి రూ 150 లు వసూలు చేశారు.

తెలుగుభాషకు 26 అక్షరాల లిపి

కాకినాడ ఆంధ్రాభ్యుదయోత్సవాలలో ప్రదర్శనం

కాకినాడ, జనవరి 28: పి. ఆర్. కాలేజీలో ఆంధ్రాభ్యుదయోత్సవ సందర్భమున శ్రీనిడదవోలు వేంకట్రావుగారి అధ్యక్షతక్రింద జరిగిన సభలో శ్రీ టి. సురవుగారు ఆంధ్రభాషా లిపి సంస్కరణమునుగురించి ప్రసంగించిరి. వీరు 15 ఏండ్ల కృషివలన కనిపెట్టిన 26 అక్షరముల నూతన లిపిని ప్రదర్శించిరి. ఇది టైపుకు, టెలిగ్రాఫికి మైషిన్ కోడ్ క్రింద వాడుకలోకి సులభముగా లేచ్చునని.

శ్రీ జె. మాధవరాయ శర్మగారు మహోపాధ్యాయ గిడుగు రామమూర్తి పంతులుగారి వర్ధంతి సందర్భమున మాట్లాడుచు పంతులుగారు వ్యావహారిక భాష నెట్లుద్ధరించినది తెలియజేసిరి.

ఈ దాడే విద్యార్థుల కళాప్రదర్శనము జరిగెను. శ్రీ పి. శ్రీరామలింగంగారి అధ్యక్షతక్రింద ఆఖరుసభజరిగెను. ఆంధ్ర ఆర్థిక సంపత్తిపురించి అధ్యక్షులు లుక్కన్యసించిరి. ఆర్థికపునర్నిర్మాణ పెట్లు జరగవలసినది నిరూపించిరి.

శ్రీ వల్లిపూడి పల్లంరాజు, ఎం. ఎల్. ఏ గారు మాట్లాడుచు ప్రపంచమంతటికు ఒక ఫెడరల్ ప్రభుత్వ మేర్పడాలని సూచించారు. ఆంధ్ర రాష్ట్రానికుంచి చెబుతూ రాయలసీమవారి అపోహలన్నీ తొలగించవచ్చును కాని లీర్చలేనిశోర్కెలు, అసమంజసమైన ఆశలు కల్పించి ప్రయోజనము లేదనిరి. విద్యార్థులకు హితవుగుఱుపుచు భారతదేశ స్వాతంత్ర్యమునే లక్ష్యముగా పెట్టుకొని పనిచేయవలసినదిగా హెచ్చరించిరి.

శ్రీ నిడదవోలు వేంకట్రావుగారు మాట్లాడినతర్వాత శ్రీ బాయని వేంకటస్వామిపాత్రుడుగారు వక్తలకు వందనములర్పించిరి. విద్యార్థులు కొన్ని నాటికలు ప్రదర్శించిన తర్వాత కార్యక్రమముముగిసెను.

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ మహాసభ

మూడవీడు, జనవరి 27: మూడవీడుహైస్కూలు రాజావారి హైస్కూలు భవనమందు కృష్ణాజిల్లా ఉపాధ్యాయ మహాసభ నేడు జరిగింది. గుంటూరు హిందూ కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ బుద్ధిరాజు రామచంద్రరావు, యం. యల్. టి. గారు అధ్యక్షత వహించారు. తోపల్లి వెంకటప్పయ్య పంతులుగారు (మూడవీడు హైస్కూలు హెడ్మాస్టరుగారు) స్వాగతోపన్యాసం చదివారు. దక్షిణ భారత ఉపాధ్యాయ మహాసభ కార్యదర్శియగు టి. పి. శ్రీనివాసవరదరు గారు సభాప్రారంభోపన్యాసం చేసారు. ప్రభుత్వమువారు ప్రకటించిన పాన్జెంటు స్కీమును గూర్చి సభలో చర్చించారు. జిల్లాలోని అనేక ప్రాంతాలనుండి 70 మంది ఉపాధ్యాయులు ప్రతినిధులుగా వచ్చారు.

7,620 గజాల బట్ట అక్రమనిల్వ

కడప, జనవరి 28: ఈ పట్నపు బ్లాక్‌మార్కెట్ కంట్రోల్ ఆఫీసరు స్థానిక వర్తకులు లాకరిద్ద అక్రమంగా నిల్వ ఐవున్న 7,620 గజాల బట్టను స్వాధీనపరచుకొన్నారు.

ప్రయాణ సౌకర్యం

ముద్దనూరునుండి జమ్మలమడుగుకు ఒకబస్సు ఉండవలెనని ప్రయాణికులకు అసౌకర్యంగా ఉండేది. జిల్లా కలెక్టరుకు ఇది తెలుపగా మరొక బస్సు ప్రయాణించే ఏర్పాటు చేశారు.

అగ్నిప్రమాదం

పుల్లంపేటలో ఈమధ్య అగ్నిప్రమాదం జరిగి కేబరు పాకలూ, 6 కొట్టాలూ తగలబడిపోయాయి. సుమారు 2 వేల రూపాయలు నష్టం అని అంటారు.

---

25 వ తేదీన గ్రామసైకు సంఘ యాజమాన్యమున బహిరంగసభ జరిగింది. శ్రీ అవసరాల అనంతంగారు అధ్యక్షత వహించారు. పనస రామన్నగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి, సైకు సంఘాల కర్తవ్యాన్ని గురించి విపులంగా మాట్లాడినారు. మధ్య పాఠశాలలో నిచీయూర్-ఆస్పిత్రికాదీల ఉపాధ్యాయుని రద్దుచేయవలసినదని తీర్మానించారు.

నాగళ్ళ కృష్ణయ్యగారి ఎరెస్టు

తెనాలి, జనవరి 26: ఆనంతపరం గ్రామస్థుడు కాంగ్రెసు ప్రముఖుడు నాగళ్ల కృష్ణయ్య (గాంధీ) గారు జనవరి 26 న జెండా ఎగరవేసి స్వరాజ్య ప్రతిజ్ఞ చేశారని కొల్లూరు పోలీసువారు వారిని ఎరెస్టు చేసి తెచ్చి ఇక్కడి సబ్ జైలులో ఉంచారు.

విశాఖజిల్లా కరువునిధికి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఏలూరు కాంగ్రెసు ఎసెంబ్లీవారు యింటింటా తిరిగి విశాఖజిల్లా కరువునిధికి రూ 150 లు వసూలు చేశారు.

అరండేల్ పేటికట్టును మరమ్మతు చేయించాలి

చోడవరం, శృంగవరపుకోట తాలూకాల ప్రజల విజ్ఞప్తి

విశాఖపట్నం జనవరి 29: ఈ జిల్లా విజయనగరం జమీందారీలో చేసిన చోడవరం, శృంగవరపు కోట తాలూకాలలో 40 వేల ప్రజల తరఫున శ్రీ కర్రి నరసింగరావుగారు శ్రీ కొంతి రామమూర్తిగారికి ఈ క్రింద విజ్ఞప్తి పంపుకొన్నారు.

చోడవరము తాలూకాలోని లోపము కుంచదపురము పద్ద శారదా నదికి 250 అడుగులు వెడల్పుగల అరండేల్ పేటికట్టు ఉన్నది. ఇది రాతికట్టడం. హెడ్ స్లూస్ ఉన్నది. దీని ద్వారా 20 వేల ఎకరాలకు నీరు పారవలదు. కొంతకాలం క్రితం తుఫానువల్ల ఈ పేటికట్టులో 70 అడుగుల మేర మాత్రం కొట్టుకుపోయింది మిగతా భాగం మంచి స్థితిలో ఉన్నది ఆ శిథిలమైన భాగమును మరమ్మతు చేయించవలసిందని చిరకాలంగా జమీందారుగారికీ, పర్కాకురుకూ మహజరులు పెట్టుకొంటూ ఉన్నాము.

"ఆఖరు మహజరు 1943 ఏప్రిల్ 14 వ తేదీన దాఖలుచేసికొన్నాము. ఆ ఏప్రిల్ 22 వ తేదీన ఎస్టేటు కలెక్టరుగారు, ఎంజినీరుగారు వచ్చి పేటికట్టును చూసి, దీనిని త్వరలో బాగుచేయించెదమని చెప్పినారు. ప్రాజెక్టు ఓవర్‌సీరును నియమించి, ప్లానులు, ఎస్టిమేటులు తయారుచేయుటకుగాను ఈ జనవరి 8 న పంపించి పని ప్రారంభించినారు. దీనికి అవసరమగు సొమ్మును ఖర్చుచేయుటకు ఎస్టేటువారు సిద్ధముగా ఉన్నట్లు సెలవిచ్చినారు. కనుక సర్కారువారు ఎస్టేటు వారిని ప్రోత్సహించి, అందుకు వలయు సహాయం చేసినయెడల ఈ సంవత్సరం పంటలకు నీరు సప్లయి అగునట్లు కొన్ని నెలల్లో పని పూర్తి అవుతుంది.

"ఈ పేటికట్ట బాగుపడితే దీనిక్రింది 20 వేల ఎకరాలలో ఇంగ్లీషు మొరలు, దేశవాళీ మొరలు, వుల్లిపాయలు, ధాన్యములు, అపరాలు పండి, ఈ కరువు ప్రాంతాలకు ఆహారలోపం లేకుండా పోతుంది."

ఉత్తర విశాఖ ధాన్యం సప్లయి

జిల్లాకలక్టరు, పుడ్ సప్లయి ఆఫీసరు రేషనింగాఫీసర్ల సంచారము

శ్రీకాకుళం, జనవరి 30: మొన్న 24, 25 తేదీలలో విశాఖపట్నంజిల్లా కలక్టరు శ్రీ హెచ్. కార్లస్టన్, జిల్లా పుడ్ సప్లయి ఆఫీసరు శ్రీ జి. భీమశంకరం పంతులు, జిల్లా రేషనింగ్ ఆఫీసరు శ్రీ కె. సన్యాసయ్య పట్నాయక్‌గార్లు ఉత్తర విశాఖజిల్లాలోని ప్రాంతములను శ్రీకాకుళం తాలూకా, శ్రీ కూర్మం, కళింగపట్నం నర్సన్నపేట, బుడితి మొదలగు ప్రదేశాలలో సంచారంచేసిరి. ధాన్యసేకరణ విధానమును రేషనింగును పరీక్షించిరి. ఇపుడున్న పుడ్ సప్లయి ఆఫీసర్ల సంఖ్యను ఘనూరు రెట్టింపు చేసి గ్రామస్థులకు రేషన్ డిపోలద్వారా సరుకులు గాను వ్యక్తిగతిని ఆహారధాన్యములు అందుబడిలో యుండుటకు ప్రతి 4, 5 మైళ్లకు వారోల్ సేల్ వర్తకులు నిలవయుంచు కొట్లను, 15 దినములకు సరిపోయే నిలవగింజలను అందు యుంచునట్లును, తాలూకాకు 8 నుండి 12, 15 సెంటర్లు యేర్పర్చి వర్తకుల, నియమించుటకును, 28-1-45 వ తేదీని జరిగిన డివిజన్‌లోని యఫ్. యస్. ఓ లు, సబుకలక్టరు పైమ్యుగారు జిల్లా ఆఫీసరు యేర్పాటు చేసుకొనిరి. గ్రామాలలో రేషనింగు, ప్రొక్యూరింగులయొక్క యుద్దేశములను తెల్పిరి. గ్రామస్థుల యిబ్బందుల తెలుసుకొనిరి. జిల్లాలోని గ్రామములలో కూడా అర్బన్ ఏరియాలలోవలె 40 తులముల బియ్యమును మనిషికి సాధ్యమైనంతవరకు యిచ్చుటయు లేక 40 తులములకు సరిపోవు బియ్యం యితర ఆహారధాన్యములను యిచ్చుటకు నిర్ణయించినట్లును, యీ విధాన యీ ధాన్యసేకరణము, నుంగిపునకు రాకపూర్వమే ఆరంభింపబడునని యూ తెలియచున్నది.

సోంపేటతాలూకా యఫ్. యస్. ఓ. యిచ్చిన ధాన్యసేకరణ లెక్క ప్రకారం 25% ప్రొక్యూర్‌మెంటు విషయంలో అగ్రింపు నిర్ణయింపబడినది.

నేటి వుదయం 9 గంటలకు జిల్లా కలక్టరు ప్రభృతులు పాలకొండ వెళ్లిరి.

5000 నిలువగలట్టిసగల దొంగతనం

శ్రీకాకుళమునకు నది యావలియొడ్డున యున్న గజపతిపేట గ్రామములో 24 వ తేదీ రాత్రి సుబ్బలాసయ్య, రమణయ్యగార్ల యింటియందలి సుమారు 5000 విలువగల బంగారు వండి నగలుగల 2 ట్రంకుపెట్టెలను యెవరో దొంగలించి, అందున్న నగలను గొంపోయి కాళీపెట్టెలను పెరటియందు వుంచివేసిరి. శ్రీకాకుళం సర్కిలు, సబుయిన్‌స్పెక్టర్లు శ్రీయుతులు ఎ. శేషామణి బి ఎ, ఎం. అప్పలస్వామిగార్లు వెళ్లి ఫస్టు యిన్వెస్టిగేషన్ చేసిరి. పోలీసువారు దర్యాప్తుచేయుచున్నారు.

బందరులో త్వరలో కట్టెల రేషనింగు

అధికార్లు కాగ్రెసు తయారు చేస్తున్నారు

బందరు, జనవరి 27: ఇక్కడ కట్టెల ఇబ్బంది ఇంతవరకు తీరలేదు. బియ్యము, తీరపనాయిలు మాదిరే కట్టెల సప్లయికి రేషనుకార్డులను తీసుకురావలెనని, కట్టెలరేషన్ ఈదినుచ పద్ధతిని వుండునని తెలుస్తున్నది. 12 సంవత్సరములలోపు ఇద్దరుపిల్లలను, ఒకపెద్దవాణ్ణిగా ఎంచబడును. 5 మంది పెద్దలకు వారమునకు ఒక మణుగును, 5 మందలు 10 మంది పెద్దలకు వారమునకు 1½ మణుగులు, 10 మందికి పైగల కుటుంబమునకు వారమునకు రెండు మణుగులు, గుడిసెలలో వుండు పాటకజనమునకు కట్టెలరేషనింగు వుండదు. వారు చితుకులు వాడుకొనవలసినదే. పై పద్ధతిన రేషనింగు చాలనిచోట్ల అధికారులకు అర్జీలు పంపుకోవలెను. అర్జీదారులలో నెలకు రూ 200/-లు ఆదాయము వచ్చిన వారికి వారపు పర్మిటులుగాక నెలకు అదనముగా ఒకమణుగు కర్ర దొరకును. రూ 500/-లు అంతకన్న హెచ్చుగా నెల ఆదాయమువచ్చువారికి వారపు పర్మిటులు కోటాగాక, అదనముగా నెలకు రెండు మణుగుల కర్ర దొరకును. ఈతరగతివారు తమకు నెలకు ఎంత ఆదాయము వచ్చేది అధికారులకు తెలుపుకొనవలసి యున్నది. దీనివల్ల ఇన్‌కంటాక్సు చెల్లించనివారందరు బైటపడవలసి వస్తుందనీ అభిప్రాయపడుచున్నారు. చుట్టిపిల్ల అన్నయెడల దరఖాస్తులు పంపుకొనిన ప్రత్యేకముగా విచారింపబడునని యు తెలియుచున్నది.

జాతీయసేవాసంఘము

స్థానిక జాతీయ సేవాసంఘమువారు నిన్న సాయంకాలము శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువ తీర్మానముల ఆమోదించిరి.

(1) స్వాతంత్ర్య దినోత్సవము జరుపకుండ ఉత్సవ లిచ్చినందుకు కృష్ణాజిల్లా మేజస్ట్రేటుగారి చర్యపట్ల అసమ్మతి తెల్పిరి. (2) స్థానిక నోబుల్ హైస్కూలువారు ఈ సంవత్సరము యస్. యస్. యల్. సి. పరీక్షకు వెళ్లకుండ 25 విద్యార్థులను డిటెయిన్ చేసినందుకు హెడ్ మాస్టరుగారి చర్యపట్ల అసమ్మతి తెల్పిరి. (3) 21 వ తేదీరాత్రి, 22 వ తేదీ పగలు కమ్యూనిస్టులు స్టూడెంటు కాంగ్రెసు వారిపై జర్పిన దుండగములను ఖండించుచూ, దెబ్బలుతిన్న వారియెడల తమ సానుభూతి తెల్పిరి. (4) ప్రస్తుతము కాంగ్రెసు వర్కింగుకమిటీ మెంబర్లందరు జెయిలులో నున్నందువలన, బజు భాయి దేశాయిగారు ప్రస్తుతము యున్న ఎగ్జిక్యూటివు కౌన్సిలులో నేషనల్ గవర్నమెంటును ఏర్పాటు చేయుటకు చేయు ప్రయత్నముల సమంజసను గానదనియు, కాలము తగినది కాదనియు సంఘమువారు అభిప్రాయపడుచూ శ్రీ దేశాయిగారిని తమ ప్రయత్నమునుండి విరమించాలని సభవారు కోరిరి.

రైస్‌మిల్లుల అమానీల సమ్మె

బందరులోని రైసుమిల్లుల అమానీల సమ్మె ఈ రోజు కూడా సాగుతున్నది. మిల్లులనుండి సివిల్ సప్లయిలకు పోవు బియ్యము రవాణా జరుగక నిలబడి పోయినది. జిల్లా గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసరుగారు ఈ రోజున మధ్యాహ్నము వచ్చిరి. రాజీ జర్గునని మిల్లువారు ఆశపడుతున్నారు.

కమ్యూనిస్టులపై కేసు

21 వ తేదీన అరెస్టు చేయబడిన కమ్యూనిస్టులపై ఐ. పి. సి. 323, 147 శెక్షనుల క్రింద పెట్టిన కేసు 29 వ తేదీ విచారణకు వస్తుంది.

మెట్కాఫ్ వసతిగృహ వార్షికోత్సవము

రాజమండ్రి గవర్నమెంటు ఆర్ట్సు కాలేజికి జెందిన మెట్కాఫ్ వసతిగృహవార్షికోత్సవము 26, 27 తేదీలలో జయప్రదముగజరుపబడెను. ఈసందర్భమున 3 సభలు జరిగెను. మొదటి సభకు రావు సాహెబ్ సి. డి. చెట్టిగారధ్యక్షత వహించిరి. శ్రీ విస్సా అప్పారావుగారు ఆంగ్రులు "శాస్త్రి యాగ్నిషి" అను విషయమునుగురించి మాట్లాడిరి. 2 వ సభకు శ్రీ నుల్లాది సూర్యనారాయణశాస్త్రి గారధ్యక్షత వహించిరి. శ్రీయుతులగు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, పిలకా గణపతిశాస్త్రి, గాన్ధర్వ శ్రీవాద గోపాలకృష్ణమూర్తిగార్లు సభలో ఉపన్యసించిరి. 3 వ సభకు శ్రీ గంటి జోగిసోమయాజులు గారధ్యక్షత వహించిరి. శ్రీజయంతి గంగన్నగారు సభలో ఉపన్యసించిరి.

శ్రీమద్దుగృష్ణగారు వ్రాసిన "టీ కప్పులో తుఫాను" శ్రీ భీమడిపాటి కామేశ్వరరావుగారు చే రచింపబడిన "నామాలే నెగ్గింది" అను ప్రహసనములను యీసందర్భమున విద్యార్థులు ప్రదర్శించిరి. స్వ. వి.

యలమంచిలి బోర్డు హైస్కూలు

యలమంచిలి బోర్డు హైస్కూలు పూర్వ విద్యార్థిసంఘ వార్షికోత్సవము 31-3-45 తేదీని జరుపబడునని అని సదరు సంఘ కార్యదర్శియగు కొల్లూరు విశ్వనాథంగారు తెలియజేయుచున్నారు.

వార్తావళి

కొత్తపాడులో కందికి బుధ, గురువారాలలో శ్రీ జగద్గురు విశాఖ పీఠపు లూరి పీఠప్రతిష్ఠాపక స్వాములవారి ఉత్సవాలు జరిగాయి దివి అప్పలస్వామి ఆచార్యులవారు 30 మంది పీఠజనుల సమారాధన చేశారు.

విజయనగరంలో కిందటి వారం శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి స్మృతి సమావేశం జరిగింది. గుడ్రాభట్ల ప్రకాశరావుగారు అధ్యక్షత వహించారు. పట్రాయని నారాయణమూర్తిగారు పెద్దలైన వారు స్వర్గీయుని గుణగణాదులను గురించి ఉపన్యసించారు.

బెజవాడలోని ఆంధ్రరాష్ట్ర శ్రీరామభక్తసభవారు కీర్తిశేషులైన ఆదిభట్ల నారాయణదాసు, చిట్టా ప్రగ్గడ సీతారామాంజనేయులు, గుజ్జు సూర్యనారాయణరెడ్డిగార్ల ఆత్మశాంతికొరకు భజనలూ, ప్రార్థనలూ జరిపారు.

బళ్ళారి వర్తక ప్రముఖులు విశాఖలో శేషప్పచెట్టిగారు క్రికెట్ ఆట ఆవరణకు 3 వేల రూపాయలనూ, "విజయమందిర" నిర్మాణానికి 5 వేల రూపాయలను విరాళ మిచ్చారు మునిసిపాలిటీవారు చెట్టిగారికి కృతజ్ఞత తెల్పారు.

శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు జైలు అధికారులపై వేసిన దావా విచారణ మార్చి 7 వ తేదీకి వాయిదా పడింది.

నాలుగు సంవత్సరాలనుంచి చిత్తూరు జిల్లా వ్యవసాయ శాఖాధికారిగా ఉంటున్న శ్రీ యం. కాంతిరాజుగారు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరుగా విశాఖపట్నానికి బదిలీ అయారు. వారి గౌరవార్థం చిత్తూరుజిల్లా రైతుసంఘంవారు అల్పాహార విందు జరిపారు. కాంతిరాజుగారు రైతులకు చేసిన సేవను పలువురు కొనియాడారు.

ఆంధ్రా ఫిలిం గోయర్స్ అసోసియేషను సాధారణసభ్యుల సమావేశం ఈ మధ్య ఏలూరులో జరిగింది. శ్రీ జి. విస్వామి అధ్యక్షత వహించారు. ప్రస్తుతం స్త్రీలను చాలా న్యూనతపరుస్తూ కథలల్లి ఫిలిం తీస్తున్నారనీ, ఇది గర్హ్యమనీ, వినోదం ద్వారా విజ్ఞానాన్ని ప్రబోధించే ఫిల్ములు తయారవాలనీ పలువురు ఉపన్యసించారు.

ఫిబ్రవరి 25 న ఆంధ్రరాష్ట్రీయ హైస్కూల్ జాతుల మహాజనసభ జరగవలసి నది ప్రకృతం ఆగినది. మార్చి 30 వరకు ప్రాథమిక సభ్యులను చేర్చవచ్చునని సదరు ఫెడరేషన్ కార్యదర్శి నక్కా చినవెంకయ్యగారు తెలుపుతున్నారు.

గూడూరు మహిళా గృహపరిశ్రమల సహకార సంఘ 5 వ వార్షికోత్సవం శ్రీ కడప రామానుబ్బమ్మగారి అధ్యక్షతన జరిగినది. సదరు సంఘ కార్యక్రమములనుగురించి అధ్యక్షురాలు ప్రబోధించెను. వెంకట సుబ్బమ్మ పురిగారు పాటలు పాడిరి.

కృష్ణామండల గ్రామోద్యోగుల సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము ఫిబ్రవరి నెల రెండవ తేదీన పగలు మూడుగంటలకు బెజవాడలో "మోడరన్ కేఫే"లో జరుగునుందని రోయ్యూరు హనుమంతరావుగారు వ్రాస్తున్నారు.

ఫిబ్రవరి 4 వ, నెల్లూరు పర్మనెంటు సంఘ ఆఫీసులో సాయంత్రం 4-30 గంటలకు శ్రీ త్యాగరాజు నాటకమును (కలిచిన) కే. యం. కృష్ణమూర్తి, శ్రీ కృష్ణమూర్తిగారలు పదని వినిపింతురు.

ధర్మవరం గ్రంథాలయ భవనంలో స్థానిక వకీలు శ్రీమాన్ జ్వాలాపురపు వేదాంతాచార్యులవారి అధ్యక్షతతింద సభ జరిపి, ఉమర్ ఆలీషాకవిగారి నిర్యాణమునకు పట్టణ ప్రజలు తమ విచారమును తెలిపినారు.

ధర్మవరం బోర్డుహైస్కూలులో కొత్త తరగతులు పెట్టడానికి స్థానిక పట్టువ్యాపారస్థులు కాశెట్టి శ్రీనివాస సోదరులు రెండు గదులు కొట్లగా కట్టించి ఇవ్వడానికి వాగ్దానంచేశారు.

'ఓపిల్'

ఒకటబహిరంగ లేఖ

మా కాంట్రాక్టర్లు, డాక్టర్లు, కెమిస్టులందరకు.

మహాశయులారా,

మీ సహకారమునకును మా ఔషధములపై మీరు చూపిన, చూపుచున్న ఆదరణకును మీ కందరకును నా హృదయపూర్వకాభివందనములు. ఇప్పటికే మా ఫ్యాక్టరీకి మిక్స్చరు ఎక్కువగ ఆర్డరులు వచ్చియున్నవి. కాని కావలసిన ముడిపదార్థము మార్కెటులో లభించుట ఇంచుమించు అసంభవముగా నున్నది. గనుక మా 'పైనోపిల్' ఔషధమునకు క్రొత్త ఆర్డరు రేవియు అందచేయజాలము. ఇది వరకే వచ్చియున్న ఆర్డరులుకూడ అందచేయజాలము. పరిస్థితులు చక్కబడినదెంటనే తిరిగి సప్లయి చేయగలము.

వసంత్‌లాల్ మగన్‌లాల్ మెహతా,
మానేజింగ్ డైరెక్టర్,

45-47 అప్పొలోవీధి,
పోర్టు, బొంబాయి.

ఓరియంటల్ ఫార్మస్యూటికల్ ఇండస్ట్రీస్, లిమిటెడ్.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7 సారంగపాణి కోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, శ్లీపదవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన మానిక్ నకాములతో వారి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి మండుకవచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని పోకమునుపే, యీ మానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే.పి. కువారా కరూర్ ఖరీదు పౌ॥ 1-కి రు5/-లు. ప్యాకింగ్ పోస్టేజిపేదు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

వైద్యాచార్యులు.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. - COCHIN STATE.

అద్వితీయమగు శక్తిగలిగిన

అద్భుత వ్యక్తి

భారతదేశముయొక్క అత్యుత్తమ జ్యోతిష్కుడు, తాంత్రికయోగి

ఆరవజార్జి రాజుగారిచే మిక్కిలి ప్రశంసనందినవారు.

రాజజ్యోతిష, జ్యోతిష శిరోమణి, పండిత రామేశ చం. భట్టాచార్య,
జ్యోతిషార్ణవ, యం. ఆర్. ఎ. యస్. (లండన్).

అంతర్జాతీయవిఖ్యాతులును, ప్రపంచప్రసిద్ధమైన అఖిలభారత జ్యోతిష, ఖగోళశాస్త్ర సంఘముయొక్క అధ్యక్షులునగు వీరు ప్రస్తుతము కలకత్తాలో ఉంటున్నారు. నమ్మశక్యము తగ్గిపోయిన ఆధునికప్రపంచమును, ఆధునికశాస్త్రజ్ఞ అనబడెడివారిని, తాంత్రికవైదికవిధులలో పూర్వప్రవేశముగల వీరిప్రజ్ఞ దిగ్విజయ మెందించినది.

జ్యోతిషశాస్త్రమునను ఖగోళశాస్త్రమునను వీరి ప్రత్యేకకృషికిని స్వతంత్రపరిశోధనలకును కొద్ది సంవత్సరములక్రితము అఖిలభారత పండిత మహామండలివారు ఒక బహిరంగసభలో వీరికి జ్యోతిష శిరోమణియను బిరుదు ప్రసాదించిరి. సాముద్రికమునను, తాంత్రికవిధులందును వీరి లెక్కలు భారతదేశమున అపూర్వమైనవి, అనన్యసాధ్యమైనవి.

జ్యోతిషమునను మంత్రశాస్త్రవిధులందును తమ అద్భుతగణితములచే అరవజార్జి సార్వభౌముని దేశము, అష్టాదశప్రముఖ సంస్థానాధీశులచేతను ఎక్కువగా ప్రశంసింపబడిన వారు భారతదేశమున వీరొక్కరే.

జ్యోతిషంద్వారా భవిష్యతును చెప్పుటలో వీరికిగల శక్తి, దుష్టగ్రహబలమును రూపుమాపు వీరి అద్భుతమంత్రవిధానము, వ్యవహార చిక్కులలో జయము కలుగజేయు

వీరిశక్తి, అసాధ్యమగు వ్యాధులను (క్షయ, ఉబ్బసము, మూలశంక, అతిమూత్రము, ఇంద్రియవ్యాధులు, కష్టతమమైన మానసికవ్యాధులు, మూర్ఛ, అపస్మారము, అన్నిరకముల స్త్రీలవ్యాధులు వంధ్యత్వము, బాధాకరమగు ఋతువ్యాధులు మొదలగునవి) నయము చేయుటలో వీరిప్రభావము జగద్విదితము.

ఇండియాలో అనేక సంస్థానాధీశులు, హైకోర్టుజడ్జీలు, దివిజన్లకమిషనర్లు, అడ్వకేటు జనరలులు, నవాబులు, రాజులు, మహారాజులు మొదలగువారును, ఇంకను అమెరికా,

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును

ఇంద్రా సిందూరము

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

ఖిల్లా హార్క్ డైమండ్ వజ్రము

అన్నిన్ వజ్రములు

ఉన్నతమైన తళుకుదనం.

యూనివెంటర్స్:

దేన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,

పెద్దబజారు, తిరుచినాపల్లి

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో లైఫ్ పిల్స్" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో రప్పించును. వెల రు 5/8 "మెన్సో లైఫ్ స్పెషల్" ఋతుస్రావమును పంటనే చేకూర్చు శక్తిగలది. వెల రు. 12/4/- గ్యారంటీ. "గర్భనిరోధమునకు పంచా" 5 సం. లౌకికిక గర్భనిరోధమునకు గ్యారంటీ. వెల రు 5/4 దీనితో గర్భనిరోధమునకు రు. 10/4/- విలువకల సూదులేకుండ నిరూపించు వారికి బహు. 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SINGHA (A.P.M.)
GAWALMANDI, LAHORE.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"నివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు మంతనెరసినా నరే, ఆరూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే కొనుడి పిఫార్సుచేయబడి నది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే నివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు

ఈ అద్భుతమైన ద్రవఔషధాన్ని మీ

చర్మ

వ్యాధులకు

వాడి చూడండి

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరుకును

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాబలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.



మీకు జ్ఞాపకమున్నదా?

ఈ పెట్టె అందరిమన్న పెట్టినప్పుడు మీ టీకో, ఈ మధురమైన గ్లాక్సో బిస్కట్లను యిష్టంవచ్చినన్ని తినేవారు. యీ యుద్ధంలో పీక్ ఫ్రీన్ బిస్కట్లు ఇండియాకు రావడంలేదు. కాబట్టి, యిప్పుడా దృశ్యములు జ్ఞాపకంమాత్రం వుంచుకోవాలి. కాని మనబీడలు, విజయపతాకములతో తిరిగా, గృహోన్ముఖులై వచ్చిన తరువాత ఆ బిస్కట్లు మళ్లీ మీ కంటపడగలవు-

పీక్ ఫ్రీన్ గ్లాక్సో బిస్కట్లు

PEEK FREAN

Glaxo

BISCUITS

No 18

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

ప. గో. వరి పంటదార్ల సమావేశం

ఫిబ్రవరి 3 వ తేదీన—
23 వ తేదీన కాదు

ఏలూరు, జనవరి 30: పశ్చిమ గోదావరిజిల్లా వరిపంటదార్ల సమావేశము ఫిబ్రవరి మాసము 3 వ తేదీన శ్రీ ఆచార్యులవారి అధ్యక్షతను పెదవేగిలో జరుగుతుంది. 30 వ తేది పత్రికలో ప్రకటించినట్లు 23 వ తేదీన కాదు 3 వ తేదీనే జరుగుతుంది.

ఈనాంరైతుల కమిటీ

ఈనాంరైతులు నిజంయితీ హక్కు ఈనామ్స్ ఆస్తులల్ల లభిస్తున్నా ప్రత్యేకం గ్రామాలుగా లెక్కకురాని కండ్రికలకూ, వీరు గ్రామాలకు కూడా ఈ ఉపకారం కలిగేలాగు ప్రయత్నించడానికిన్నీ, స్పెషల్ ట్రిబ్యునల్స్ సమక్షాన ఈనాంరైతుల హక్కులను కాపాడడానికిన్నీ ఏమి చేయవలసిందీ ఆలోచించే నిమిత్తం ఈనాంరైతుల కమిటీ ఫిబ్రవరి 18 వ బెజవాడ కమ్మహాస్టల్లో సమావేశమవుతుందని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి వేదుల ప్రసాదరావుగారు తెలుపుచున్నారు.

తిరుమలగుడి తగాయిదా

తిరుపతి, జనవరి 27: పూజారులలో ఒకడు అర్చకం కృష్ణరావారి యాత్రీకులు దేవునికిచ్చిన కొద్దిద్రవ్యం యెత్తుకొని వస్తుండగా గుడి తనిఖీదారి ఇ. సంగయ్యగారు పట్టుకున్నారు. ద్రవ్యం దేవస్థానమునకు చెందవలసినది. విచారణ జరుగుతూ ఉంది.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజు కోర్టులో
1944 వ సం॥పు దావా నెం. 4369

ఫిర్యాది:-డి. మునుస్వామిచెట్టి.

డిఫెండెంటు:-కమ్మ మునుస్వామి చెట్టి, క్లాక్ మర్చంటు, బజారువీధి, తిరుపతి

గుడ్డలు సప్లయి చేసిన బాపతు బాకీ రు 53/5/లు, ఖర్చులకొరకైన ఈపై దావా ఘ. వ. రెండవజడ్జిగారిచేత ది 9-2-1945 ఉ॥11గం॥లకు వాయిదా వేయబడియున్నది. అప్పుడు డిఫెండెంటు హాజరు కాకుండినచో దావా ఎక్సుపార్టీగా డిక్రీ చేయబడును.

సి. దేవరాజన్, ఫిర్యాది తరపు అడ్వకేటు

కావలెను

కస్తూరి, కుంకుమపువ్వు, యింగువ వగైరాలకు ఆర్డర్లు సంపాదించుటకు ధారాళమైన షరతులమీద మంచి పనుకుబడి, అనుభవముగల యేజంట్లు కావలెను.

వివరములకు:—

THE MITTRA & Co, Ltd.
Amritsar (Punjab)

ఉచితము

1945 డయరీ క్యాలెండరు

మా పెట్రో న్యూగోల్డు ఆభరణాలను ప్రజలలో వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥ రము డయరీ క్యాలెండరు ఉచితంగా యివ్వటానికి నిశ్చయించినాము. ఆభరణాల శాంపిల్సుకు, డయరీ క్యాలెండర్లకు నేడే వ్రాయుడు.

NEW GOLD SUPPLY CO.
Halka No, 22 (A. P.) Amritsar (Pb)

గిడుగు రామమూర్తి పంతులుగారి వర్ధంతి

బెజవాడ సభ విశేషాలు

బెజవాడ, జనవరి 24: జనవరి 22 వ తేదీ సాయంత్రం 7 గం॥కు బెజవాడ శ్రీరామమోహన లైబ్రరీహాల్లో అభ్యుదయ రచయితలసంఘ యాజమాన్యమున గిడుగు రామమూర్తి పంతులుగారి వర్ధంతి మహాసభ ముద్దుకృష్ణగారి అధ్యక్షతక్రింద ప్రారంభమైనది. పంతులుగారి చిత్రమును పుష్పమాలల కృతము చేసినారు.

శ్రీమతి పింజమూరి సీతాదేవి అనే మహిళగారలు "మా భారతజననీ" అనే గీతాన్ని హాయిగా పాడారు.

శ్రీ గిడుగు సీతాపతిరావుగారు రామమూర్తిగారి పట్టుదల, కార్యదీక్ష, సంఘ సంస్కరణాభిలాషలను గురించి ఉపన్యసిస్తూ ఇలా తెలియజేశారు: "నాకిక ప్రథమశోకం ప్రచండంగా వుండేది. కీ॥ శే॥ నారాయణదాసుగారు మొన్న మొన్నటివరకు "మీ నాన్న ఎర్రతేలు" అనేవారు. వారిలో సంకుచిత అనురాగములేదు. మా తమ్ముడు సెలెక్షన్సులో ఒక సబ్జెక్టు తప్పిపోతే, ప్రిన్సిపాలు దగ్గరకు పని గట్టుకొనివెళ్లి వాడిని పరీక్షకు పంపిద్దు అని చెప్పారు. అదేమని మా అమ్మ అడిగితే నే నలాంటి పామరత్వం చేయటానికి ఒప్పుకోనన్నారు.

వారు ఒక వితంతువివాహం కూడా చేయించారు. 1908 లో లండను వెళ్లి వచ్చిన కందుపల్లి నరసింహంగారికి పిండు చేసినందుకు మమ్మల్ని వెలివేసి తీర్థం పుచ్చుకొని ప్రాయశ్చిత్తం చేసుకోంటే తిరిగి కలుపుకుంటా మన్నారు కొందరు పెద్ద మనుష్యులు. "కావాలంటే మరో కన్నకు కడివెడు నీళ్లయినా తాగుతాగాని ఇప్పుడు గరిటెడుకూడా తాగను" అన్నారు. మా నాన్నగారు బ్రహ్మసమాజాల్లో ఉపన్యాసాలిచ్చి దెబ్బలు తినేందుకు కూడా సిద్ధపడ్డారు. వారిదృష్టి క్రమశః సరభావ, శాసనములపైకి మరలింది. అయినా సంఘసంస్కరణకు ఆశీర్వాద, ఔదార్య, సానుభూతులు చూపిస్తూనే ఉండేవారు. వారు "దుండం దశగుణంభవేత్" అని నమ్మేవారు. మా నాన్నగారు అప్పారావుపంతులుగారు, జయంతి రామయ్యగారు చేసిన 20 సంవత్సరాల అవిరళ కృషిఫలితంగా మన మిప్పుడు ఒళ్ళొకశాసనాన్ని 20 గటట్లోనే చదవగల స్థితిలోని కొచ్చాం. ప్రథమంగా వారు రోజుకి 4, 5 అక్షరాలకంటె ఎక్కువ చదవలేకపొయ్యేవారు.

మానాన్నగారికి ప్రథమంలో తెలుగు భాషాపరిచయం తక్కువ. 1902 నుండి 1925 వరకు చేసిన కృషి ఫలితంగా వారికి గ్రాంథిక భాషావాదులైన ఆచంట సాంఖ్యాయనశర్మ ప్రభృతులకు పిడుగై కూర్చున్నారు.

భాషకు చరిత్ర, పరివర్తనలు వున్నాయని నిరూపించేందుకు వారు చదవని గ్రంథంలేదు నన్నయ, చిన్నయ నూరుల నాటిభాష ఒకటి కాదనేందుకు చూచితేనిన్ - చూచితివేనిన్, లాంటి ప్రయోగాలు అనేకం చూపించేవారు, "వచ్చిరి. వచ్చితిరి" అనేమాట లుపయోగించటంలో పొరపాటు జరుగుతున్నదని కీ. శే. తిరుపతి శాస్త్రులగారిచేతకూడ వప్పించారు. శబ్దరత్నాకరంలో 4000 తప్పులున్నాయన్నారు.

ఏ పుస్తకం చదివినా తను అభిప్రాయాలను ఆ పుస్తకంనిండా నూదిమెయిన కాళీ లేకుండా తమ చిటకుగ్రాత వ్రాసేవారు.

ప్రస్తుతం కూర్చబడుతున్న సూర్యరాయాంధ్ర నిఘంటువుకు వారి పరిశోధనలన్నీ కలిపి వారిపేర అనుబంధం చేర్చేందుకు రాజాగా రంగీకరించారు. ఇది జరిగితే తప్పక నాన్నగారి ఆత్మకు శాంతి చేకూరుతుందని విశ్వసిస్తున్నాను.

తరువాత గురజాడ అప్పారావుగారు వ్రాసిన "మేలిమిబంగరు మెలకల్లారా" అనే గేయాన్ని సీతాదేవి, అనసూయగార్లు సభికుల హృదయాలు కరగేట్లుగా పాడారు.

శ్రీ నరసింహదేవర సత్యనారాయణ (ఆంధ్రమహాసభ) గారు పంతులుగారి దేశాభిమానాన్ని, రాష్ట్రాభిమానాన్ని గురించి చెబుతూ పర్లాకిమిడి విభజన జరిగినపుడు 74 సంవత్సరముల వృద్ధాప్యంలో స్వగృహంవదలి పర్లాకిమిడిని ఆంధ్రరాష్ట్రంలో చేర్చేంతవరకు తిరిగి అడుగుపెట్టను, అని ఆమరణాంతం తమ ప్రతిజ్ఞను పాలించుకొన్నారు. వీరికి విద్యార్థుల ఆదరం, అందా ఎక్కువగా ఉండేదు అని చెప్పారు.

తరువాత శ్రీ ముద్దుకృష్ణగారు, పంతులుగారు విప్లవమూర్తి ప్రతివిషయంలోను పురోగామి అని చెబుతూ ఒక మారు జయంతి రామయ్యగారితో పంతులుగారు అన్నమాటలు ఇలా ఉదహరించారు. "ప్రతివిషయంలోను, దేశమంతా ఒక ప్రక్కకు బడుతుంటే, ఆ విప్లవప్రభావం మనమీదకంచికూడా పొర్లిపోతుందన్నాడు పంతులుగారు" "అది ఒచ్చే నాటికి మనమంతంగా" అని ఒక క్షణకు విసిరారు రామయ్యగారు. పంతులుగారు వెంటనే "ఫ్రెంచి విప్లవంలో రాబర్టు పియర్సులాగా ముండేవుంటాను గాని మనకంజవేయ"నని పంతులుగారు జవాబు చెప్పారు. పంతులుగారి ఆశయం ఉన్నతమైనది. సామాన్యప్రజాభివృద్ధికి, సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనానికి, వ్యావహారిక భాషా ఉద్యమం ప్రథమ ప్రధానసాధనమని విశ్వసించి ఉన్నతలక్ష్యంతో ఉద్యమం ప్రారంభం చేశారు పంతులుగారు"

ఈ అభ్యుదయ రచయితల సంఘం వారు చేసేకృషి అభినందనీయమనీ, పెద్దల అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆదర్శాలు అందతో మరింత ముందంజవేయుగలరని విశ్వసిస్తున్నాననీ ముద్దుకృష్ణగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

తరువాత నాగభైరవ శివరామకృష్ణయ్యగారి అభినందనములతో సభముగిసింది.

రాజమహేంద్రవరం

జనవరి 22 న గౌతమీ గ్రంథాలయంలో అభ్యుదయ రచయితలు జరిపిరి. శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారును తదితరులును ఉపన్యసించిరి.

నర్సరావుపేట

నరసరావుపేట హైస్కూలులో నాయనసుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. పులుంపుల శివయ్యగారు, మరి కొందరు ఉపన్యసించిరి.

పెదముత్తేవిలో

జనవరి 24: మొన్న సాయంత్రమిక్కడ శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారి వర్ధంతి జరిగింది. శ్రీమాన్ ముత్తేవి శ్రీరంగాచార్యులుగారు అధ్యక్షత వహించారు.

ఉర్దూ ఆలీపా సానుభూతిసభలు

బాపట్లలో ఈ 26 న జనాబ్ ఉర్దూ ఆలీపా కవి మరణ సంతాపము కొరకు గాను ముస్లిలీగువారు ప్రార్థనలుచేశారు. మహమ్మదీయుల గుణగణాలు అన్నీ మూయబడినవి.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను గుంటూరు స్వరాజ్యమైదానములో ఈ 27 న ఉర్దూ ఆలీపా కవి సానుభూతిసభ జరిగింది. ఉర్దూ ఆలీపా గారిని గురించీ, వారి ప్రత్యేకతను గురించి లక్ష్మీనారాయణగారు వివరించి చెప్పారు. జనాబ్ ఖాసీంఆలీపా, అబ్దుల్ సలాంగారు ఉర్దూఆలీపా కవిగారి స్మారకార్థం ఒక సంస్థను స్థాపించాలని కోరారు. శ్రీయుత చదలవాడ పిచ్చయ్య, దేశిరాజు కృష్ణశర్మ, కోదండరామశాస్త్రిగార్లు ప్రసంగించారు. షేక్ మొహిద్దీన్ గారు ఉర్దూలో ప్రసంగించారు.

విశాఖపట్టణ విద్యార్థి ఫెడరేషన్

వార్షిక సమావేశము

విశాఖపట్నం, జనవరి 26: విశాఖపట్టణ విద్యార్థి ఫెడరేషన్ వార్షిక సమావేశము శ్రీవేటూరు వెంకటేశ్వర శర్మగారి అధ్యక్షతను జరిగినది.

విద్యార్థి సంఘములయొక్క ఉద్దేశములు, నిర్మాణ కార్యక్రమములగూర్చి జి. సత్యనారాయణ, వి. వినాయకరావు, ఎస్. వి సూర్యనారాయణ, జె. రామలింగయ్యగార్లు ప్రసంగించారు.

నూతన సంవత్సరమునకు జి. సత్యనారాయణగారు ప్రధాన కార్యదర్శిగను, జి. బ్రహ్మాజీగారు సంయుక్త కార్యదర్శిగను, ఎం. వరహాలచెట్టి, కె. ప్రకాశరావు, సి. బంగారురాజుగార్లు సభ్యులుగను ఏకగ్రీవముగా ఎన్నిక అయ్యారు.

గాంధీజీ జన్మాలు తిరిగి కలసుకొని కాంగ్రెసు లీగు ఐక్యతను సాధించవలెననీ, కాంగ్రెసుపై నిషేధము తొలగించి జాతీయ నాయకులను విడుదల చేయవలెననీ, ఉత్తర విశాఖ కరవు బాధితులకు విద్యార్థులు విరివిగా సాహాయ్యము జేయవలెననీ, విద్యార్థులందరూ గాంధీజీ సూచించిన నిర్మాణ కార్యక్రమమునకై పాటుబడవలెననీ, చిమూరు, అష్టి కేసులలో నేరస్థులపై ఉరిశిక్ష తొలగింపవలెననీ తీర్మానాలు జరిగాయి.

జాతీయైక్యతా వారం

వెదుళ్లపాలెం గ్రామం (కృష్ణ) లో జనవరి 21 న జరిగెను. ముస్లింలీగువారి సభచే ఐన కోరికలు కాంగ్రెసువారు అంగీకరించ నందునే ఐక్యతకు భంగం వాటిల్లిందనీ, కాంగ్రెసు కార్యకలాపం కమ్యూనిస్టులు నెరవేరుస్తున్నారనీ చలసాని వాసుదేవరావుగారు ఉపన్యాస వశాన చెప్పారు. అఖండ హిందుస్థానం ప్రసాదించమని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సభాధ్యక్షుడు ముక్కా రామభద్రాచార్యులుగారు సభ ముగించారు.

కరువునిధికై సభ

బాపట్ల పురమందిరంలో ఈ 25 న శ్రీమానవపెద్ది కాళిదాసుగారి అధ్యక్షతను విశాఖజిల్లా కరువునిధికిగాను బహిరంగసభ జరిగింది. రాజమండ్రివాస్తవ్యులు డాక్టర్ పాలకోడేటి సుబ్రహ్మణ్యగారు ప్రసంగించారు.

గోధుమల రేషనింగు

ఒంగోలు, జనవరి 24: ఇక్కడ రేషనింగులో అయిదువంతులు బియ్యమూ, ఒక వంతు గోధుమలూ గత వారం నుంచీ ఇస్తున్నారు. మామూలు బియ్యంకోటా చాలకనే పాటకలు, పేదలు బాధపడుతుండగా ఈ తగ్గింపు వచ్చింది. బియ్యము కన్న గోధుమలు చౌక అయినా అలవాటు లేనందున అనేకులకు పడకున్నవి.

చిమూరు ఉరిశిక్షలు

తక్కినవారిని కనికరించవలెను

ఆందోళన

నాగపూరు, జనవరి 30: "చిమూరు అష్టికేసు ముద్దాయిలలో 7 గురి శిక్షను రాష్ట్రీయ ప్రభుత్వంవారు యావజ్జీవశిక్షగా మార్చినారు. వారిని దయదలచ వలసినదను దరఖాస్తు నేను పంపుచున్నాను. ఈ దరఖాస్తు చేరువరకు వారిని ఉరితీయుట అపవలెనని ప్రార్థించుచున్నాను." అని ఉరిశిక్షను రద్దుచేయించుట కేర్పడుపబడిన సంయుక్త శాసనసభ్యుడు శ్రీ మతి కేలు సతి రాజప్రతినిధి అంతరంగిక కార్యదర్శికి తంతివార్త పంపిరి. (అ. ప్రె)

హజారా మహాసభ తీర్మానము

కలకత్తా, జనవరి 30: చిమూరు, అష్టి కేసు ముద్దాయిలలో 8 మంది ఉరిశిక్షను యావజ్జీవశిక్షగా మార్చినందుకు మ॥రా॥ల గవర్నరుకు కృతజ్ఞత తెలుపు తీర్మానము నేడు హజారాలో జరిగిన మహాసభ వారిచే నంగీకరింపబడెను. ప్రజాభిప్రాయమును మన్నించి తక్కిన 7 గురు శిక్షను యావజ్జీవ శిక్షగా మార్చవలసినదని సభవారు మ॥ రా॥ల గవర్నరును కోరిరి (అ ప్రె)

8 మందికి ఉరిశిక్ష రద్దు

చిమూరు అష్టికేసుల సందర్భంలో 8 మంది ముద్దాయిలకు ఉరిశిక్షను యావజ్జీవ శిక్షగా మారుస్తూ సంయుక్తరాష్ట్ర గవర్నర్ గారు నిన్న ఉత్తరువులు చేసినారు.

మదరాసు రేడియో

ఫిబ్రవరి 2 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30; మ॥ 2-30 యం. జ్ఞానాంబాళ్. మ॥ 1-0 రేడియో మహిళామండలి (తెలుగు) మ॥ 2-10 నందుల శ్రీరామమూర్తి. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో విద్యావిషయక ప్రసారం. సా॥5-30 రా॥ 8-15 జే. సుబ్బులక్ష్మి. సా॥ 6-0 జంత్ర సమ్మేళనం. సా॥ 7-15 యస్. శ్రీనివాసరావు రా॥ 8-0 మాటలో ఊతపలుకుబడి - శ్రీ టి. వెంకటరత్నంగారి ప్రసంగం. రా॥10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రసత రంగి జి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 యం. శెల్వపిళ్ల అయ్యంగారు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; ఉ॥ 8-45 సుందర భజదాం బాళ్. 6-0; రా॥ 8-15 టి. యస్. మీనాక్షి సుందరంపిళ్లై పోదరులు (నాగస్వరం) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 31:

వేరుసెనగ: (531 పౌం॥ బా॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు రిజాఅపీసువెం 65-0-0 66-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంధి) 1-కి తెక్కురకం 165-0-0 ఎక్సు పెల్లర్ (సేల్స్ టాక్సుతోసహా) 175-0-0 పెంకనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-4-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0; 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ రిలీవరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 200-0-0. పత్తెర: కాన్పూరు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (రెండ్లరదర) 45-8-0 పెట్లా బంగారు తులం 66-0-0. పీమువెండి తులము 100-కి (రెడి) 122-0-0 తులం వెండి 1-కి 1-4 0. పేల్సుటాక్సు ప్రత్యేకం.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కోయంబతూరు మిల్సు:- నెం. 20కి కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కొచ్చిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జనవరి 30:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25¾	25¾
వాయిదా	25½	25¾

బంగారు

సున్నితమైన బంగారపడకీలు పౌన్సు 1-కి

హాజరు	పా. 8-8-0	పా. 8-8-0

న్యూయార్కు చూదిమార్కెటు

న్యూయార్కు, జనవరి 30:

న్యూయార్కు దూది: మార్చి	21.73 / 21.73
మే	21.57 / 21.58
జూలై	21 18 / 21.18
అక్టోబరు	20.47 / 20.47
డిసెంబరు	20.37 / 20.37
జనవరి	20.31 / 20 31
మార్చి	20.25 / 20.30
మే	20.16 / 20.21
జూలై	— —
బిడ్డింగ్ హాజరు	22.07
మార్చి (నవ్వరదర)	21 81
(నవ్వరదర)	21.67

జూలై వాయిదా ధరలు

నే ముగింపు వెం	21.12
నిన్న ..	21.03
నేటప్రారంభం వెం	21.18
నిన్న ..	21 11

కస్తూరిబాయి స్మారక సంఘం

విశాఖపట్నంజిల్లావారి సమావేశం

విజయనగరం, జనవరి 30: ఫిబ్రవరి 1 వ తేదీన బొబ్బిలిగ్రామములో బొబ్బిలి రాజాగారి అధ్యక్షతను విశాఖపట్నము జిల్లా కస్తూరిబాయిగాంధీ జాతీయస్మారక సంఘమువారి కార్యనిర్వాహకవర్గమువారి సమావేశము జరగుతుంది. ఆసభకు శ్రీ సాంబమూర్తిగారు హాజరు అవుతారు.

తమిళరాష్ట్ర కాంగ్రెసు ఆస్తులు

రాయవెల్లూరు, జనవరి 25: తమిళరాష్ట్ర కాంగ్రెసు ఆస్తులను తమిళ కాంగ్రెసు ట్రస్టీలకు వాపసు చెయ్యబోలేదని మద్రాసు ప్రభుత్వం సమాధానం వ్రాసినట్లు తమిళరాష్ట్ర కాంగ్రెసు మాజీ అధ్యక్షులు బలీదుల్లాగారు వ్రాస్తున్నారు.

హిందూ మహాసభ రాజకీయాలు

బెంగళూరు, జనవరి 30:— యావద్భారత హిందూమహాసభాధ్యక్షుడు డాక్టరు శ్యామప్రసాదముఖర్జీ ఈ రోజు ఉదయము ఇక్కడికి వచ్చినాడు. అతి త్వరితముగా ఒక లక్ష కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని రాత్రి మదరాసు మెయిలుకు బయలుదేరినాడు. ఇక్కడ బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ఈ విధముగా చెప్పినారు. ముసల్మానులను సంతోషపెట్టడానికి కాంగ్రెసు పూనుకొనే పనికి హిందూ మహాసభ రాజకీయాలలో పాల్గొనవలసి వచ్చింది. రాజగోపాలాచార్యులుగారి ప్రణాళికను గాంధీజీ ఆశీర్వదించి ఆమోదించే సరికి పాకిస్థాన్ ప్రణాళిక బలపడిపోయింది." ఈ విధముగా ప్రసంగించి మైసూరురాజ్యాని ర్వహణము చాలా బాగుంది అని మెచ్చుకొన్నారు.

మీరేల

సన్నపడి

ఆరోగ్యమును

పెంపొందించు

కొనగూడదు

ప్రతిదినము రాత్రి రెండుబైల్ బీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించిన ఉపవాసములు చేయకుండ, లేక ఎక్కువవ్యాయామము చేయకుండ మీరు ఆరోగ్యముగను, బక్కపల్చగాను, అందముగను నుండవచ్చును.

బైల్ బీన్సు మీకు ఒక్కదినములోనే గుణమును కలిగించును. త్వరలోనే మీయొక్క స్థూలశరీరములో మార్పు కొన్పించును. అందుచేత ప్రతివారు ఆశ్చర్యపడునట్లు యీ బైల్ బీన్సువల్ల, నిద్రించుచు, సన్నపడుదు.

ప్రతిదినము 10,00,000 కు పైగా బైల్ బీన్సు అమ్మబడుచున్నవి

మందులవర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు.

కొత్త స్టాకులు వచ్చినవి,

లోకల్ ఏజంట్లు:-దాదా & కో, పి.టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:— బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, ఆనందమును కల్గజేయును.

BILE BEANS

బైల్ బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

ప్రకటన

ప్లాంటర్స్ నీలగిరి టీ

వారిచే ప్రత్యేకముగా నెంచబడిన



అలెంజ్ ద్వారు కాంగో:- నోరూరించు రుచి శేమి. చక్కని సువాసనశేమి మీకు ఈ టీ యిష్టమగాగలదు. ధరను బట్టి చూచినా, నాణ్యమును బట్టి చూచినా మరియే ఇతర టీలూ దానిలో పోల్చతగదు. 6000 అడుగులపైగా యెత్తుగల నీలగిరి శిఖరాలపై పండింపబడినది.

గ్రీన్ ద్వారు: ఇర్లలో నూ, పోయిర్లలోనూ దాదు కొనుటకు ప్రత్యేకముగా తయారుచేయబడినది. మంచి రుచి, చక్కని వాసనకు ఇదొకటే ప్రసిద్ధిగాంచినది. ఇది యుమంచపు పానీయము — బుజుంబుమోసే వారికి అధికమైనదైనది.

ఈ రెండు బ్రాండుల ధరలు సాధారణమైనవిగాని చెప్పుధరలు కావు. మీ వర్తకునివద్ద వీటిని కొనుడు పేరయిన చిక్కుయున్నదో తత్రింది చిరునామాకు వ్రాయుడు:

ప్లాంటర్స్ కంపెనీ, లిమిటెడ్, "స్ప్రింగ్ వేల్" కూనూర్, నీలగిరిస్, దక్షిణిండియా.

PK-2-TG